

విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం 5, జనవరి 2024 | 8 పేజీలు


# జిల్లాలో ఎస్ఐల బదిలీలు

## ఆదేశాలు జారీ చేసిన ఎస్పీ బి. కృష్ణారావు

**విశాలాంధ్ర-రాయచోటిటౌన్:** అన్నమయ్య జిల్లా పరిధిలో ఎస్సైలను బదిలీలు చేస్తూ ఎస్పీ కృష్ణారావు ఆదేశాలను జారీ చేశారు. గురువారం జిల్లా ఎస్పీ ప్రధాన కార్యాలయం నుంచి ఎస్ఐ ల బదిలీ ఉత్తర్వులు పత్రికలకు విడుదల చేశారు. సుండుపల్లి ఎస్ఐ బి.రామకృషారెడ్డి అన్నమయ్య జిల్లా హెడ్ క్వార్టర్స్ కు బదిలీ కాగా, కడప 1వ పట్టణ ఎస్ఐ జి.మధుసూధన్ రెడ్డి సుండుపల్లి ఎస్ఐగా.., సంబేపల్లి ఎస్ఐ ఎస్.ఏండి షరీఫ్ అన్నమయ్య జిల్లా హెడ్ క్వార్టర్స్ కు.., నిమ్మనపల్లి ఎస్ఐ పి.రామకృష్ణ సంబేపల్లి ఎస్ఐ గా.. మదనపల్లి 2వ పట్టణ ఎస్ఐ సి.లోకేష్ రెడ్డి తంబళ్లపల్లె ఎస్ఐ గా.. ములకలచెరువు ఎస్ఐ, యస్.గాయత్రి అన్నమయ్య జిల్లా హెడ్ క్వార్టర్స్ డిసీఆర్బీ ఎస్ఐ గా.. రాజంపేట అర్బన్ ఎస్ఐ వి.లక్ష్మీప్రసాద్ రెడ్డి రామాపురం ఎస్ఐ గా.. ముదివీడు ఎస్ఐ ఎస్.ముబీనా తాజ్ రాయచోటి అర్బన్ ఎస్ఐ గా.. అన్నమయ్య జిల్లా హెడ్ క్వార్టర్స్ లో ఉన్న ఎస్ఐ పి.మల్లిఖార్జునరెడ్డి ముదివీడు ఎస్ ఐ గా.. రాయచోటి అర్బన్ ఎస్ఐ జే.నరసింహారెడ్డి అన్నమయ్య జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐగా.. గాలివీడు ఎస్ఐ బి.వి శివ కుమార్ అన్నమయ్య జిల్లా హెడ్ క్వార్టర్స్ కు బదిలీ చేస్తూ ఎస్పీ ఆదేశాలు ఇచ్చారు. ఎస్సైలు ఒకటి రెండు రోజుల్లో విధుల్లో చేరాలని ఎస్పీ పేర్కొన్నారు.

# కడపను కరువు జిల్లాగా ప్రకటించాలి

## కర్షకులను ఆదుకోవాలి- బ్యాంకు రుణాలను రద్దు చేయాలి
## సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్

**విశాలాంధ్ర-యర్రగుంట్ల :** వర్షాభావ పరిస్థితుల కారణంగా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కర్షకులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్ చేశారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో రైతు సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చంద్ర మాట్లాడుతూ జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించడం ద్వారా కర్షకులకు పరిహారం చెల్లించాలని ఆయన సూచించారు. వర్షాభావ పరిస్థితులతో పంటల సాగుకు నోచుకోకపోవడంతో పాటు బోర్ల కింద సాగైన పంటలు తుఫాన్ కారణంగా పూర్తిగా దెబ్బతిన్నాయని ఆయన గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో పంటల సాగుకు బ్యాంకుల ద్వారా రైతులు తీసుకున్న రుణాలను పూర్తిగా రద్దు చేయాలని ఆయన కోరారు. రైతులను ఆదుకోని పక్షంలో ఆత్మహత్యలు పెరిగే అవకాశం ఉందని ఆయన గుర్తుచేశారు. జిల్లాలోని ప్రాజెక్టుల్లో నీరు ఉన్నప్పటికీ అవి పంట పొలాలు చేరకపోవడం దురదృష్టకరమన్నారు. పంట కాలువలు పూర్తిస్థాయిలో నిర్మితం కాకపోవడం వల్లనే ఈ దుస్థితి ఏర్పడిందని విమర్శించారు. పాడి రైతులు, గొర్రెల పెంపకందారులకు పశుగ్రాసం ఉచితంగా అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నెల 6వ తేదీన ఎర్రగుంట్ల

## జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు..

# పకడ్బందీగా నిర్వహించాలి

## - ఆరోగ్య శ్రీ ఆప్ ప్రతి ఒక్కరూ డౌన్ లోడ్ చేసుకోవాలి : కలెక్టర్

**విశాలాంధ్ర-రాయచోటిటౌన్:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, అధికారులకు సూచించారు. గురువారం రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష, ఐసిడిఎస్, రీ సర్వే మూడవ దశ, తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెయస్ .జవహర్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈవీడియో కాన్ఫరెన్స్ కు రాయచోటి కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీలేఖ, పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... జనవరి 2 నుంచి జరుగుతున్న రెండో విడత జగనన్న ఆరోగ్యసురక్ష క్యాంపుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలన్నారు. వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి ఆరోగ్య సమస్యలున్న వారిని గుర్తించి ఆ వివరాలు స్థానిక వైద్య సిబ్బందికి అందజేయాలన్నారు. ప్రజలు వైద్య శిబిరాలకు హాజరయ్యేందుకు వీలుగా ఏఎన్ఎంలు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు పేషెంట్లకు సహకరించాలన్నారు. రోగులకు ఎవరికైనా పెద్ద చికిత్సలు అవసరమైతే ప్రభుత్వ సర్వజన వైద్యశాల, నెట్వర్క్, ఏరియా ఆసుపత్రులకు రెఫర్ చేయాలన్నారు. సంబంధిత వైద్య పరీక్షలు ఆరోగ్యశ్రీ పరిధిలోకి వస్తే ఆ పేషెంట్ ను డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద రెఫర్ చేయాలన్నారు. జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో నిర్వహించే రెండో విడత జగనన్న సురక్ష క్యాంపులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకొనేలా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. వైద్య శిబిరాల్లో ఇద్దరు స్పెషలిస్ట్ డాక్టర్లతో పాటు 162 రకాల మందులు, 18 రకాల శస్త్రచికిత్సల కిట్లు, 14 రకాల ఎమర్జెన్సీ కిట్లు తదితరాలను అందుబాటులో వుంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికీ కొత్త ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేసి వైద్య సిబ్బంది ఇంటింటి క్యాంపెయిన్ వెళ్ళినప్పుడు ప్రజలు ఆరోగ్యశ్రీ యాప్ డౌన్లోడ్ చేసుకున్నారా లేదా అనేది ఖచ్చితంగా వంద శాతం వెరిఫై చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ ఈ యాప్ డౌన్లోడ్ చేసుకునే విధంగా ఏఎన్ఎంలు

-3లో

# పొర్లు దండాలతో అంగన్వాడీలు నిరసన

## మా సైకో జగనన్నకు మంచి బుద్ది ప్రసాదించు దేవుడా
## బెదిరింపులు కాదు సమ్మె విరమణకు కృషి చేయండి

**విశాలాంధ్ర -సుండుపల్లె :** ఏపీ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ నాగేశ్వరి గత 24 రోజులుగా అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని మా జగనన్న చెప్పిన హామీ అమలు చేయమంటే మాపై దండయాత్ర చేస్తున్నాడని, మా సైకో జగనన్నకు మంచి బుద్ధి ప్రసాదించు స్వామి అంటూ ఏపీ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ అనుబంధం అన్నమయ్య జిల్లా కన్వీనర్ నాగేశ్వరి అంగన్వాడీలతో కలిసి పొర్లు దండాలతో గురువారం సుండుపల్లిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాగేశ్వరి మాట్లాడుతూ 24 రోజులుగా అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ఆందోళన చేస్తుంటే సైకో జగనన్నకు వినపడలేదా - కనపడలేదా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు సమస్య పరిష్కారం చేయాలని ఇచ్చిన హామీ అమలు చేయమంటే అంగన్వాడీలపై అసత్య ప్రచారాలు చేస్తూ తొలగిస్తాం అంటూ బెదిరింపులకు జగనన్న పాల్పడటం సబబు కాదన్నారు. సమ్మె శిబిరాల్లోనే క్రిస్టమస్ జరుపుకున్నాం, సమ్మె శిబిరాల్లోనే నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నాం రోడ్ల మీదనే సంక్రాంతి కూడా జరుపుకుంటామని ప్రభుత్వ బెదిరింపులకు అదిరేలా బెదిలేదిల్యా, ప్రభుత్వం వేతనాలు పెంచాల్సిందే, గ్రాడ్యుటీ అమలు చేసేంతవరకు సమ్మె విరమించే ప్రసక్తే లేదన్నారు.

# ఆశాలను మెడికల్ ఉద్యోగులుగా గుర్తించాలి

**విశాలాంధ్ర-కడప రూరల్ :** ఆశా కార్యకర్తలను మెడికల్ ఉద్యోగులుగా గుర్తించి పర్మినెంట్ చేయాలని అంతవరకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు మరియు ఆశా యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు గుంటి. వేణుగోపాల్, నగర అధ్యక్ష కార్యదర్శులు ఏ.ఎల్. నరసమ్మ, బి శాంతమ్మ నగర నాయకులు దేవీ లోకేశ్వరిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపీ ఆశా వర్కర్ యూనియన్ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా గురువారం స్థానిక పాత రిమ్స్‌లోని ఆయుష్మాన్ భారత్ డాక్టర్ వైయస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ 18 సంవత్సరాలుగా ఎలాంటి ఉద్యోగ భద్రత,కనీస వేతనము, సాధారణ సెలవులు, మెటర్నిటీ సెలవులు లేకుండా ప్రభుత్వాలు వెట్టిచాకిరి చేయించుకుంటున్నాయని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారం కనీస వేతనం 26వేల రూపాయలు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు,10వేల రూపాయల పెన్షన్, గ్రాడ్యూటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని లేనియెడల ఈనెల 9వ తేదీన జిల్లాలో ఉన్న ఆర్డిఓలకు వినతిపత్రం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో దేవీ లోకేశ్వరి, శ్రీదేవి, శైలజ, బీబీ, శివకుమారి, మమతా, పార్వతి, అలీషమ్మ, రేణుక, శ్రీలక్ష్మి, అరుణ, శంషాద్, శైలజ,మేరీ పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీపై విస్తృత ప్రచారం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఆంధ్రప్రదేశ్‌లో వ్యవస్థలను వైఎస్ జగన్ భ్రష్టు పట్టిం చారని వాటిని అన్నింటిని సక్క దిద్దాలంటే అది ఒక్క చంద్ర బాబు నాయుడు కే సాధ్యం అని టిడిపి నాయకులు మాజీ ఎంపిటిసి బత్తిన ఆనంద్ యాదవ్,మాజీ ఉప సర్పంచ్ నర్జాల హేమరాజ్, వార్డు మెంబర్ పోతురాజు నవీన్ పేర్కొన్నారు. తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయులు రైల్వే కోడూరు నియోజకవర్గ ఇన్చార్జి కస్తూరి విశ్వనాథనాయుడు అద్వర్యం లో గురువారం కోడూరు టౌన్ లోని కృష్ణానగర్ లో ఇంటింటికి వెళ్లి అప్యాయంగా పలకరించి టిడిపి మేనిఫెస్టో కరపత్రా లను పంచిపెట్టి వారిలో చైతన్యం తీసుకువచ్చారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ టిడిపి ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకా లతో వైసిపి గుండెల్లో రైళ్ళు పరుగెడుతున్నా యన్నారు. 2024 ఎన్నికలలో ఆరాచక వైసిపి ప్రభుత్వానికి సమాధి కట్టడానికి ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. టిడిపి అధ్వర్యంలో ఏ కార్యక్రమం చేపట్టినా, సమావేశం నిర్వహించినా ప్రజలు పెద్ద ఎత్తున స్వచ్చందం గా తరలి వస్తున్నారన్నారు. టిడిపి కార్యకర్తలు నాయకులు అంకిపల్లి భువనేశ్వ ర్, వంశీ, రాజశేఖర్, సువర్ణకుమారి, వెంకటేష్ పాల్గొన్నారు.

## ఆశాలను మెడికల్ ఉద్యోగులుగా గుర్తించాలి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర- కాశినాయన : ఆశా కార్యకర్తలకు 15 వేల రూపాయల గౌరవ వేతనంతో పాటు ప్రభుత్వ సెలవులు,సంక్షేమ పథకా లు,రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, నిత్యావసర వస్తువులు ధరలు విపరీతంగా పెరిగిపో యాయన్నారు. అయితే ప్రభుత్వం ఆశాకార్య కర్తలకు10వేలు వేతనంలో నెలకు 3 వేలు డ్యూటీ సమయంలో ఖర్చు చేయాల్సి వస్తుందన్నారు. టిఏ, డిఏలు చెల్లించటం లేదన్నారు. 24 గంటలు డ్యూటీ చేయాల్సి వస్తుం దన్నారు. టైమింగ్స్, సెలవులు లేవు. వర్క్ టెన్షన్లో అనారోగ్యంపాలై చనిపో తున్న వారి సంఖ్య పెరుగుతోంద న్నారు.చనిపోయిన వారికి ఎటు వంటి ఎక్స్ గ్రేషియా చెల్లించడం లేదని,ఆశాలకు సంబంధం లేని టెక్నికల్ వర్క్, ఎన్ సిడిసి సర్వేలు లాంటి పనులుచేయిస్తున్నా రన్నారు. దీంతో పనిభారం పెరుగుతోందన్నారు. అనంతరం సుబ్బా రెడ్డి ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు డాక్టర్ ప్రశాంతికి, వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## షర్మిల రాక కాంగ్రెస్ పార్టీకి శుభపరిణామం

విశాలాంధ్ర - చెన్నూరు : దివంగత నేత వైయస్ రాజ శేఖర్ రెడ్డి కుమార్తె షర్మిల కాంగ్రెస్ పార్టీ లో చేరడం హర్షించ దగ్గ విషయమని కమలాపురం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పొట్టి పాటి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మర్యాదపూర్వకంగా జిల్లా అధ్యక్షులు శ్రీరాములుతో కలిసి షర్మిలమ్మను కలవడం జరిగింది. ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ పెద్దల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం తో కాంగ్రెస్ పార్టీ నేతలు ఆమెను ఆహ్వానిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్ షర్మిల రాకను ప్రతి కార్యకర్త ఆనందంతో ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. రానున్న రోజులలో రాష్ట్రంలో కాంగ్రెస్ లోను మంచి మార్పులు చోటు చేసుకుంటాయని కాంగ్రెస్ పూర్వ వైభవం దిశగా దూసుకు వెళ్లడం ఖాయమన్నారు. ఇప్పటికే కొన్ని పార్టీలలోని నాయకులు కాంగ్రెస్ పెద్దలతో టచ్ లో ఉన్నారని, త్వరలో వారందరూ కాంగ్రెస్ పార్టీలో చేరుతారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి వెళ్లిన ప్రతి ఒక్కరు మళ్ళీ తిరిగి కాంగ్రెస్ లోకి రావలసిందిగా పెద్దలు ఆహ్వానిస్తారని తెలిపారు.

## .. కరువు జిల్లాగా ప్రకటించాలి

(మొదటి పేజీ తరువాయి) పట్టణంలో జరుగు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా 19వ మహాసభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆ రోజు స్థానిక ముద్దనూరు రోడ్డులోని బాలుర ఉన్నత పాఠశాల వద్ద నుండి బహిరంగ సభ ప్రాంగణమైన మార్కెట్ యార్డు వరకు భారీ ర్యాలీ ఉంటుందని తెలిపారు. అంతకుముందు చంద్ర స్థానిక నాయకులతో కలిసి మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎంవి సుబ్బారెడ్డి, పి.భాస్కర్, భవాని శంకర్, రాధాకృష్ణ, శరత్, మస్తాన్, మోహన్, బియ్యం షరీఫ్, దాసరి సూర్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

## గతానికి భిన్నంగా పింఛన్లు మంజూరు : ఎమ్మెల్యే సుధీర్

విశాలాంధ్ర- యర్రగుంట్ల : గత టీడీపీ ప్రభుత్వ హయాంలో పింఛన్లు మంజూరు కావా లంటే అనేక అవాంతరాలు ఎదురయ్యేవని ప్రస్తుతం ఏ సిఫార సులు లేకుండానే అర్హులందరికీ పింఛన్లు మంజూర వుతున్నాయని స్థానిక ఎమ్మెల్యే డా.సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో పింఛన్ల పంపిణీ ఉత్సవ కార్యక్రమం జరిగింది. సభకు మున్సిపల్ చైర్మన్ మూలె హర్ష వర్ధన్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ ఉపన్యాసం ఇస్తూ టీడీపీ, వైసీపీ ప్రభుత్వాల పనితీరు వ్యత్యాసాలను వివరించారు. గతంలో పింఛన్ మొత్తాల కోసం పంపిణీ కేంద్రాల వద్ద పడిగాపులు కాయాల్సి వచ్చేదని ప్రస్తుతం వాలంటీర్లు తలుపుతట్టి అందిస్తున్నారని ఆయన గుర్తుచేశారు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర అభి వృద్ధితో పాటు ప్రజా సంక్షేమానికి కూడా అధిక ప్రాధా న్యతని స్తున్న నేపథ్యం లో జరగబోవు ఎన్నిక ల్లో సైతం తమ పార్టీకి అండగా నిలవాలని ఎమ్మెల్యే వినతి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యు లు బాలయ్య, మండల ఉపాధ్యక్షులు మల్లు మోహన్‌రెడ్డి, కమీషన ర్ జగన్నాథ్, ఎంపీడీవో భాగ్యలక్ష్మీతో పాటు ఇతర అధికారులు, పలువురు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యు లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అంతకు ముందు ఎమ్మెల్యే పురపాలికపరిధిలోని 7వ వార్డులో చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి, కౌన్సిలర్ ఎర్రంరెడ్డి శ్రీధర్ రెడ్డితో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్ర మం నిర్వహించి ప్రజలతో మమేకమయ్యారు.

## టీడీపీ హయాంలోనే అధిక సంఖ్యలో పెన్షన్లు

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : జగన్ పాలన కంటే చంద్ర బాబు పాలనలో 7 లక్షలు వృద్ధాప్య, వికలాంగుల పెన్షన్లు ఎక్కువ ఇచ్చారని కడప జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మన్సూర్ అక్బర్ విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం లోనే మొదటిగా పెన్షన్లు ప్రారంభానికి శ్రీకారం చుట్టామని గుర్తు చేశారు. విభజన అనంతరం హామీ మేరకు జి.ఓ. నెం.113 ద్వారా వృద్ధులకు 1000/- రూ., వికలాంగుల 1500/- రూ ఒకే దఫాలో పెంచామని ఇదే ప్రజల పట్ల తెలుగుదేశం ప్రభుత్వంకు చంద్రబాబు నాయుడుకి చిత్తశుద్ధి అన్నారు. జగన్ ప్రభుత్వంలో 12 లక్షలు పెన్షన్లు ఇస్తే చంద్రబాబు ప్రభుత్వం లో పేదలకు 19 లక్షలు పెన్షన్లు ఇచ్చామని వైసీపీ ప్రభుత్వం కంటే తెలుగుదేశం ప్రభుత్వం అధికంగా 7 లక్షలు పెన్షన్లు ఇచ్చినా ప్రభుత్వం చంద్రబాబు నాయుడు అని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సిటీ టీడీపీ ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు నాదెండ్ల దస్తగిరి, మైనారిటీ నాయకులు రాజంపేట అబ్దుల్ సలాం, నాగూర్, నజీర్,తదితరులు పాల్గొన్నారు.

## అంధులకు ఆదర్శం లూయిస్ బ్రెయిల్

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : గురువారం లూయిస్ బ్రెయిల్ 215 జయంతి సందర్భంగా కడప జిల్లాలోని కడప నగరంలో అందుల పాఠశాల నందు ఆయన జయంతి ఉత్సవాల జరుగుతున్న సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని అందులు పాల్గొని ఉత్సవాల జరుపుకుంటున్న సందర్భంగా ఆ ఉత్సవాలలో కొండ పాలకొండయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొండా సుబ్బయ్య మరియు అందుల పాఠశాల ప్రిన్సిపల్ ఎం శంకరయ్య పాల్గొని లూయిస్ బ్రెయిన్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లూయిస్ బ్రెయిల్ పుట్టినరోజు అందులకు ఒక పండగ అని ముమ్మిడి రాష్ట్రంలో ఉన్న అందు లు ప్రతి ఒక్కరు పాల్గొని ఈ కార్యక్రమంలో పాటలు పోటీలు కారమ్స్ పోటీలు నిర్వహించడం ఎంతో హర్షించమని ఇలాంటి వారిని ప్రతి సేవా సంస్థలతోపాటు రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ వారికి చేయూత ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాయల్ కరీం సేవా సంస్థ అధినేత షేక్ రాయల్ కరిముల్లా కడప ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ సూర్యరావు తదితరులు పాల్గొన్నారు.

## అంధులు కాదు.. వారందరూ బ్రెయిలీ వారసులు

విశాలాంధ్ర-పులివెందుల: వారు అంధులు కారని వారం దరూ బ్రెయిలీ వారసులని 26వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీప్రసన్న పేర్కొన్నారు. అంధుల లిపి ప్రదాత బ్రెయిన్ 215 జయంతిని పురస్కరించుకుని పట్టణ పరిధిలోని పుల్లారెడ్డి ఆసుపత్రి సమీపంలో గల వికలాంగుల నెట్వర్క్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఓ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డైలీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పేపర్ ప్లేట్లు తయారీ పరిశ్రమ ఏర్పాటుచేసిన విన్న ప్రతిభావంతురాలు వెంకటలక్ష్మి ఆర్థిక సాయంతో 20 మంది దివ్యాంగులకు దుస్తులను పంపిణీ చేశారు. తాను అవయవ లోపంతో బాధపడుతున్న ప్పటికీ తోటి వికలాంగులకు చేయూతనందించిన వెంకటలక్ష్మిని అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ సర్వేంద్రియానాం నయనం ప్రధానం అంటారు , అటువంటి ప్రధానమైన కళ్ళు లేకపోయినప్పటికీ అంతులేని ఆత్మవిశ్వాసంతో అద్భుతాలు సృష్టించిన లూయిస్ బ్రెయిల్, హెలెన్ కెల్లర్ , అంధకవి శూరదా సు , అంధగణితబ్రహ్మ లక్కోజు సంజీవరా య శర్మ, ఆంగ్లకవి జాన్ మిల్టన్ లాంటి వ్యక్తులను స్ఫూర్తిగా తీసుకొని దివ్యాంగులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని , అన్ని అవయవాలు సక్రమంగా ఉండి కూడా, సమాజానికి ఎటువంటి ఉపయో గంలేని వ్యక్తులతో పోల్చితే, అవయవాలు లేకపోయి నా, అద్భుతాలు సృష్టిస్తున్న విభిన్న ప్రతిభావంతులే అందరికీ స్ఫూర్తి ప్రదాతలన్నారు. దివ్యాంగులకు చేయూతనందించిన వెంకటలక్ష్మిని పలువురు అభినందిస్తూ దుశ్శాలు వాతో ఘనంగా సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి , కౌన్సిలర్ లక్ష్మీప్రసన్న , పేపర్ ప్లేట్స్ పరిశ్రమ యజమాని వెంకటలక్ష్మి, రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ పులివెందుల నియోజకవర్గ కన్వీనర్ చప్పిడి కృష్ణారెడ్డి , ముత్తుకూరు ప్రదీప్ రెడ్డి, ఏపీ రెడ్డి సేవా సంఘం కడప జిల్లా ఉపాధ్యక్షులు సతీష్ కుమార్ రెడ్డి, వికలాంగుల నెట్వర్క్ కార్యదర్శి ఆర్. వెంకటసుబ్బయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఆశాల ధర్నాకు టీడీపీ మద్దతు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : తమ డిమాండ్ల సాధనకై ఉద్యమిస్తున్న ఆశా వర్కర్లకు స్థానిక తెలుగుదేశం పార్టీ శ్రేణులు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ గురువారం స్థానిక పీహెచ్‌సీ ఎదుట జరిగిన ధర్నా కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యారు. టీడీపీకి చెందిన ఎస్.సంజీవరెడ్డి, నాగభూషణ్‌రెడ్డి, కొండారెడ్డి, రఫీతో పాటు ఏఐటీయూసీ పక్షాన చాంద్‌బాషా, సీపీఎం నాయకులు వీపీ బయన్న కార్యక్రమంలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ధర్నాకు ఆశావర్కర్స్ యూనియన్ నాయకురాళ్లు శారద, చిన్న ఓబులమ్మ నాయకత్వం వహించారు.

## ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-చెన్నూరు : రాష్ట్రంలోని ఆశా కార్యకర్తల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆశా కార్యకర్తల రాష్ట్ర అధ్యక్షురాలు సుభాషిని పేర్కొన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మండలంలోని ఆశా కార్యకర్తలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. కరోనాతో మరణించిన ఆశ వర్కర్లకు 10 లక్షల ఎక్స్‌గ్రేషన్ ఇవ్వాలని, సెల్ ఫోన్ యాప్ల ఉపసంహరణ చుకోవాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తిం చేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం పి హెచ్ సి విద్యాధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి అయ్యవారమ్మ అనసూయ ముకుంద ఉమామహేశ్వరి తులసి సుమలత ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: ప్రొద్దుటూ రు నియోజిక వర్గంలోని బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి పంపిణి చేశారు. మున్సిపల్ చైర్మన్ ఛాంబర్‌లో సీఎంఆర్ ఎఫ్ చెక్కులు పంపిణి చేసిన అనంత రం ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ 5లక్షల 84వేల రూపాయలు సీఎంఆర్ ఎఫ్ చెక్కులను బాధితులకు అందిస్తు న్నట్లు తెలిపారు.


## NAME CHANGE

I Thippireddy Brahmam Reddy(old name) S/o Lakshmi Reddy, Thavvaripalli village & post, Khajipet mandal , YSR Kadapa Dist. A.P. do here by change my name to Thippireddy Bramham Reddy(New name). Hence forth then now I may be called as Thippireddy Bramham reddy (new name)

# బంగారు నగల దొంగ అరెస్టు

**విశాలాంధ్ర- పులివెందుల:** సింహాద్రిపురం మం డలం జంగంరెడ్డి పల్లికి చెందిన ఓ ఇంటిలో బంగారు ఆభరణాలను తస్కరించిన దొంగను గురువారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ రోషన్ తెలిపారు. ఈ విషయాన్ని ఆయన మీడియాకు వివరిం చారు. జంగంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన లింగాదారి అరుణ, భర్త సైమన్ ఇంటిలో బంగారు నగలను అపహరించారు. ఈ విషయమై బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. దొంగతనం గురించి దర్యాప్తులో భాగంగా పోలీసులు సింహాద్రిపురం మండలం, సుంకేసుల బస్సు స్టాప్ వద్ద అనుమానాస్పదంగా వున్న ఒక వ్యక్తిని పట్టుకున్నారు. అతని వద్ద ఒక బంగారు చైను, ఒక జత కమ్మలు, ఒక ఉంగరం కలిపి మొత్తం సుమారు 26.5 గ్రాముల బంగారు (విలువ రూ.1.50లక్షలు) గమనించారు. సదరు వ్యక్తి . జంగమ రెడ్డిపల్లె గ్రామంలోని తన బంధువుల ఇంటిలో దొంగలించినట్లు అంగీకరించడంతో అతనితో పాటు బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. దొంగలించిన వ్యక్తి ముందు రోజు బంధు వుల ఇంటికి వెళ్లి మీరు కొత్తగా బంగారు తెచ్చినారు కదా చూపిం చండి అని అడుగగా వారు బంగారు ఎక్కడ వుందో చూపించినారు. ఇదే అదునుగా భావించిన ఆ వ్యక్తి చాకచక్యంతో అపహరించారు. ఎవరైనా అపరిత వ్యక్తులు బంగారు నగలు చూపించమని అడిగినప్పుడు జాగ్రత్తగా ఉండాలని అనుమానం వస్తే స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ ప్రజలకు విజ్ఞప్తిచేశారు.



## ఎస్టీయు జిల్లా కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ :** 30వ తేదీ కడపలోని టీటీడీ కళ్యాణ మండపంలో 77వ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యవర్గ సమావే శంలో పోరుమామిళ్ల మండలం నుంచి రాష్ట్ర కౌన్సిలర్లుగా ఎం.రామకృష్ణారెడ్డి, చంద్రా హోసరెడ్డి, జిల్లా అసోసియే ట్ అధ్యక్షులుగా పుల్లారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా జి.పి.కుల్లా యప్ప,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రట రీగా జి.శ్రీనివాసులు మెంబర్లుగా ఎం.నారాయ ణరెడ్డి ఎస్.అబ్బుల్ హుస్సేన్, ఆనంద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నట్లు పోరుమామిళ్ల మండల అధ్యక్ష, ప్రధాన, ఆర్థిక కార్యదర్శులు కె.పుల్ల య్య, ఏ .జయరాం రెడ్డి, బి. భాష ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సంద ర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన సంఘ బాధ్యులు మాట్లాడుతూ మండ లంలో సంఘ బలోపేతానికి మరియు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం తమ శక్తి మేరకు కృషి చేస్తామని తెలియజేశారు.

## రైతులకు ఉపయోగపడని వనిపెంట సచివాలయం

**విశాలాంధ్ర - మైదుకూరు :** వనిపెంట సచి వాలయం కొద్దీ రోజుల క్రితమే లక్షల రూపా యల ప్రభుత్వ ధనాన్ని వెచ్చించి నిర్మించి ప్రారంభించారు.అక్కడికి వెళ్లిన రైతులకు స్థానిక ప్రజలకు సచివాలయ సర్టిఫికెట్స్ ఉద్యోగి సెలవులో ఉన్నదంటూ వెనక్కు పంపిస్తుండటంతో రైతులు ప్రజలు అసహనానికి లోనై వెనక్కు రావాల్సిన పరిస్థితి నెలకొంది. కార్యాలయంలో అన్ని కుర్చీలు కాలీగా దర్శనం ఇస్తుండటం గమనార్హం వేలాది రూపాయల జీతం తీసుకుంటూ ఉద్యోగులు ప్రజలకు ఏమి సేవ చేస్తున్నారని స్థానికు లు మండిపడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి ప్రజలకు మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు రైతులు కోరుతున్నారు.

# ఒక్క ఛాన్స్ తో ప్రజల్లో విశ్వాసం కోల్పోయిన జగన్ రెడ్డి: చమర్తి

**విశాలాంధ్ర -రాజంపేట:** ఒక్క ఛాన్స్ తో ప్రజలలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పూర్తిగా విశ్వాసం కోల్పోయారని, ఓటమి భయం తోనే అభ్యర్థులను మార్చడం జరుగుతుం దని, రాష్ట్ర ప్రజలు ప్రభుత్వంపై తిరగబడుతు న్నారని అన్నమయ్య జిల్లా పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసేవ చేయడంలో వైసిపి పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు. అంతేకాకుం డా కేవలం జగన్ రెడ్డి తన అధికారాన్ని నిలబెట్టు కోవడానికి శాయా శక్తులా ప్రయత్నిస్తున్న ప్పటికీ, పార్టీ భవిష్యత్ పై సొంత పార్టీ వర్గీయుల లోనే సందిగ్ధంలో ఉన్నారని ఎద్దేవా చేశారు. ఇప్పటికే 38 మంది వైసిపి సిట్టింగ్ ఎమ్మెల్యేలు సొంత నియోజకవర్గాలలో పోటీ చేసేందుకు సిద్ధంగా లేరని, వీరంతా ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. రాబోయే ఎన్నికల్లో ఓటమి ఖాయం అనే భయంతో ఉన్నారన్నారు. అదేవిధంగా 2024 ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ జగన్ రెడ్డి మోహంలో అధికారం కోల్పోతా మని భయం పట్టుకుందని జగన్ మోహన్ రాజు ఈ సందర్భంగా తెలియ జేశారు. ప్రజా వ్యతిరేక తను దృష్టిలో ఉంచుకొని వైసీపీకి చెందిన ప్రజాప్రతి నిధులు ఇప్పటికే రాజీనామాలు చేస్తున్నా రన్నారు. జగన్ రెడ్డిని నమ్ముకుంటే రాజకీయ భవిష్యత్తు అంధకారమే అని భావించి పార్టీలు మారుతున్నార ని సూచించారు. వైసిపి అధికారం లోకి వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి పదేళ్ల వెనక్కి పోయిందని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుండా ఏ మొహం పెట్టుకొని ప్రజల వద్దకు ఓట్లకు వెళ్తారో వైసిపి నాయకులు సమాధానం చెప్పాలన్నారు.

# ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు

**విశాలాంధ్ర - వీరబల్లి :** ప్రభుత్వ జూనియర్ కళాశాల వీరబల్లి నందు ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాం పులో భాగంగా కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ఆధ్వర్యంలో మొదటిరోజు ప్రారంభో త్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీరబల్లి మండల ఎంపీడీవో గారు మాట్లాడుతూ విద్యార్థులందరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని దత్తత గ్రామా లలో ప్రజలకు ప్రభుత్వ పథకాలు అంటువ్యాధులు అవగాహన కల్పించాలని తెలియ చేయడం జరిగింది. అలాగే కళాశాల ప్రిన్సిపల్ జి రఘురామ య్య మాట్లాడు తూ విద్యార్థులలో సమాజ సేవ అలవర్చుకోవడం వల్ల పిల్లలలో ప్రతిభా సామర్థ్యాలు పెరుగుర తాయని ప్రజల మధ్య ఉండే తారతమ్యాలు అసమానతలు సమస్యలు అవగాహనకు వస్తాయని దానివల్ల జీవితంలో మంచి పౌరుడిగా సమస్యలకు పరిష్కారం కనుగొనే విధం గా అవకాశం లభిస్తుందని తెలియజేశారు. అవగాహన కల్పించాలని తెలియ చేయడం జరిగింది. ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్ శ్యాంసుందర్ రెడ్డి గారు మాట్లాడుతూ జాతీయ సేవా పథకంలో వాలంటరీగా నమోదు కావడం వల్ల సమాజంలో విపత్కర పరిస్థితులు ఎదురైన పుడు తమ వంతు బాధ్యతగా వరదలు తుఫానులు భూకంపాలు అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు దానిలో పాల్గొని బాధితులకు భరోసానిచ్చి సహాయాన్ని అందజే యడం జరుగు తుందని తెలిపారు ఈ కార్యక్ర మంలో వీరబల్లి మండల నాయకులు ధర్మారెడ్డి గారు అధ్యాపకులు వాలంటీర్లు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# విద్యార్థులు సేవా దృక్పథం అలవర్చుకోవాలి : ప్రిన్సిపాల్

**విశాలాంధ్ర - రైల్వేకోడూరు :** విద్యార్థిని విద్యార్థులు సేవా దృక్ప థం అలవర్చుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వై.నరసిం హమూర్తి పేర్కొన్నారు. గురువారం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కీర్తిపాటి ప్రసాద్ వర్మ అధ్వర్యంలో కె.బుడుగుంటపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని సమతానగర్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో మొదటి రోజు ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంబిం చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మానవత దృక్పథంతో ఇంటి, పాఠశాల పరిసర ప్రాంతాల ను పరిశుభ్రంగా ఉంచు కోవాలన్నారు. అప్పుడే అందరం ఆరోగ్యంగా ఉంటామన్నారు. అపరిశుభ్రతే అనారోగ్యానికి ప్రధాన కారణమన్నారు. వ్యక్తిగత శు భ్రత కూడా ముఖ్యమన్నారు. ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ కార్యక్రమంలో కె.బుడుగుంటపల్లి గ్రామపంచాయి తీ సర్పంచ్ దార్ల చంద్రశేఖర్, ఉప సర్పంచ్ యజ్జం చంద్రశేఖర్, కళాశాల పేరెంట్స్ కమిటి ఛైర్మన్ ఉదయ్ కుమార్, బాబు, 50 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ..పకడ్బందీగా నిర్వహించాలి

**(మొదటి పేజీ తరువాయి)** చర్యలు తీసుకోవాలన్నారు. ప్రోగ్రాం ఆఫీసర్లు, మండల ప్రత్యేక అధికారులు ఆస్పత్రులకు వస్తున్న పేషంట్ల రెఫరల్స్ ను పరిశీలించాలన్నారు. ఆరోగ్య సురక్ష క్యాంపులలో కంటికి సంబంధించిన సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి కంటి సమస్యలను పరిష్కరిం చాలన్నారు. కంటి జబ్బులను ఎక్కువగా జిజిహెచ్ కు రెఫర్ చేయకుండా సంబంధిత ఏరియా ఆసుపత్రిలో క్యాటరాక్ ఆపరేషన్ లు నిర్వహించేలా చూడాలన్నారు. డ్రగ్స్ కౌంటర్లో ఫార్మాసిస్టు తప్పనిసరిగా ఉండేటట్లు చూడాలన్నారు. క్యాంపులు నిర్వహించిన అనంతరం ప్రతిరోజు ఫీడ్బ్యాక్ అందించాలని, క్యాంపులో ఏమైనా సమస్యలు వచ్చాయా, వాటి పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారనేది ప్రోగ్రాం ఆఫీసర్లు తెలియజేయాలన్నారు. ఓపి డేటా పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు వంద శాతం ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. ఇందుకు సంబంధించిన ఆపరేటర్లు ప్రతిరోజు ఓపి ఎంత వచ్చింది, ఎంత ఆన్లైన్లో ఎంట్రీ చేశారు జాగ్రత్తగా చూడాలన్నారు. జిల్లాలోని రేషన్ షాపులకు వచ్చిన పౌష్టి కాహారం కిట్లను వెంటనే ప్రతి అంగన్వాడీ కేంద్రానికి చేరేట ట్లు చర్యలు తీసుకోవాలని ఐసిడిఎస్ అధికారులకు సూచించారు. అంగన్వాడి కేంద్రాలలో సిబ్బంది సమయపాలన పాటించి సక్రమంగా విధులు నిర్వ హించాలన్నారు. రీ సర్వే పూర్తయిన గ్రామాలలో స్టోన్ ప్లాంటేషన్ 100% పూర్తి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కొండయ్య, డాక్టర్లు, వ్యవసాయశాఖ జెడి చంద్రనాయక్, తదితరులు పాల్గొన్నారు.

## పత్రా కులస్తుల ఆత్మీయ సమావేశం జయప్రదం చేయండి

**విశాలాంధ్ర- సిద్ధవటం :** మండలంలోని పెద్దపల్లి గ్రామ పంచాయతీలోని భాకరా పేట, మిట్టపల్లె, ఒంటిమిట్ట మండ లం పత్రపల్లె గ్రామాల్లోని పత్రా కులస్తులను ఈనెల 7వతేదిన ఖాజీపేటలోని టీటీడీ కళ్యాణ మండపంలో జరిగే పత్రా కులస్తుల ఆత్మీయ సమావేశంకు తరలిరావా లని ఆహ్వాన పత్రికలను ఒంటిమిట్ట దేవస్థానం మాజీ చైర్మన్ బొడ్డే సుబ్బనాయు డు, పత్ర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలుపుల శ్రీనివాస్ నాయుడు,రాష్ట్ర కోశాధికారి సారె రామనాయుడు, పత్ర కుల గ్రామ పెద్దలతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా పాల్గొని ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయవలసిందిగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట దేవస్థానం మాజీ చైర్మన్ బొడ్డే సుబ్బానాయుడు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలుపుల శ్రీనివాసులు నాయుడు,రాష్ట్ర కోశాధికారి సారె రామానాయుడు,కూనపూరి శివరాం,నరసింహమరియు స్థానిక పత్రా కులస్తులు పాల్గొన్నారు.

## వైయస్సార్ఎస్‌యు నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**విశాలాంధ్ర - చెన్నూరు :** వైయస్సార్ ఎస్ యు 2024 నూతన క్యాలెండర్ను కమలా పురం ఎమ్మెల్యే పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి కుమారుడు జడ్పిటిసి నరేన్ రామానుజుల రెడ్డి ఆవిష్కరించారు. కడపజిల్లా విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి గుమ్మల్ల సాయి కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో యువనేత నరేన్ రెడ్డి చేతులమీదుగా 2024నూతన సంవ త్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. యువనేత మాట్లాడుతూ విద్యార్థులకు సేవలు అందిం చడంలో సాయి కుమార్ రెడ్డి ముందుంటా రని అందుకోసం ఆయనకు విద్యార్థి విభాగం ప్రధాన కార్య దర్శి పదవి ఇవ్వడం జరిగిం దన్నారు. విద్యా ర్థుల సమస్య కోసం నిరంత రం పాటు పడా లని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో బి. రెడ్డి మహేష్, నూలు జయరామిరెడ్డి, కల్లూరి శ్రీనివాసులు రెడ్డి, మైనూరారెడ్డి, నారాయణ పాల్గొన్నారు.

## జూదరుల అరెస్టు

**విశాలాంధ్ర -కడప :** కడప వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ భాస్కర్ రెడ్డికి రాబడిన సమాచా రం మేరకు కడప టౌన్ పాత బస్టాండ్ వద్ద రవీంద్ర నగర్ పోవు బ్రిడ్జి కింద జూదం ఆడుతున్న షేక్ షబ్బీర్ మరియు ఏడు మందిని కడప వన్ టౌన్ ఎస్ఐ మధు సూదన్ రెడ్డి మరియు సిబ్బంది అదుపులోకి తీసుకొని వారు మంగాతాయి ఆడుచుండగా పట్టుకొని వారి నుండి పేక ముక్కలు మరియు 51,810 రూపాయలు స్వాధీనం చేసుకొని పోలీస్ ప్రొసీడింగ్ మేరకు అరెస్టు చేసి స్టేషన్ కు పిలుచుకు రాబడి , కేసును నమోదు చేయడమైనది.

## ఎస్‌టియు డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర -సుండుపల్లె : మండల విద్యా శాఖ అధికారి కార్యాలయంలో గురువారం రాష్ట్రోపాధ్యాయ సంఘం ఎస్ టి యు నూతన సంవత్సర డైరీ,జంత్రి క్యాలెండర్,స్టిక్కర్ క్యాలెండర్, జీవోల పుస్తకాన్ని మండల విద్యాశాఖ అధికారులు వెంటేష్ నాయక్, రవీంద్రా నాయక్ చేతులమీదుగా ఆవిష్కరణ జరిగినది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవోలు పుస్తకము, డైరీ లలో ఉపాధ్యాయులకు చాలా ఉపయోగకరమైన సమాచారం పొందుపరిచారని అలాగే రాష్ట్రోపాధ్యాయా సంఘము ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి పాఠశాలల అభివృద్ధికి ఎప్పుడు ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శి రవీంద్రా రెడ్డి,ఇస్మాయిల్ జిల్లా కౌన్సిలర్ ఆరిఫుల్లా, గణపతి,భీంలానాయక్, నాయకులు,కృష్ణానాయక్, వెంట్రమణ నాయక్ ఆర్థిక కార్యదర్శి మణికంఠ ప్రసాద్,సి.పి.యస్ కన్వీనర్ అంజద్ బాషాపాల్గొన్నారు.

## క్రీడలతోనే ఆరోగ్యం

విశాలాంధ్ర - వల్లూరు : క్రీడలతోనే ఆరోగ్య మానసిక ఉల్లాసం సాధ్యమవుతుందని ఎంపీడీవో జయ శ్రీ పేర్కొన్నారు. గురువారం వల్లూరులోని ఆదర్శ పాఠశాల క్రీడా ప్రాంగనంలో ఏర్పాటు చేసిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా బ్యాట్మెంటన్ పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వివిధ రకాల క్రీడలతో మానసిక ఉల్లాసాన్ని పొందాలని ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నా రు. ప్రతి ఒక్కరు ఈ క్రీడలలో పాల్గొనే విధంగా ప్రణాళికను రూపొందించామన్నారు. క్రికెట్, బ్యాట్మెంటన్, ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ తదితర క్రీడలను ప్రధానంగా నిర్వహిస్తున్నానని అన్నా రు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి రామ్మూర్తి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నతపాఠశాలలో పనిచేస్తు ఉత్తమ ఉపాధ్యాయులుగా, క్రీడా ఉపా ధ్యాయనిగా, సాహితీ వేత్తగా, ఉపాధ్యాయ సంఘ నేతలు గా గుర్తింపు పొంది, పురస్కారాలు అందుకున్న 5 మంది. ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు గురువారం పాఠశాలలో ఘన సన్మానం జరిగింది. ప్రధానపాధ్యాయురాలు ఎం. రమాదేవి అవ్యక్తతన జరిగిన ఈ కార్యక్రమా ము లో జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత లైన ఆవుల శ్రీనివాసులు, ఎం. మునెయ్య, యోగి వేమన విశ్వవిద్యాలయంలో తన సాహిత్యం పరిశోధనాంశంగా ఎంపిక కాబడిన రచయిత తప్పా ఓ బుల్ రెడ్డి జిల్లా ఆర్థిక కార్యదర్శిగా ఎంపికైన గోశెట్టి రామమోహన్, క్రీడా రంగంలో పాఠశాల విద్యార్థుల ను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎంపిక చేయదానికి కృషి చేసిన వి. చంద్రావతి లను ఈ సందర్భంగా దుశ్శాలువలతో పూల మాలలతో ఘనంగా 'సన్మానించారు.ఈ కార్యక్రమం లో కె. ఆనందరావు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## బాబుల్ ను పరామర్శించిన సాయినాథ్ శర్మ

విశాలాంధ్ర - కమలాపురం : నగరంలోని తెలుగుదేశం పార్టీ 12వ వార్డ్ కౌన్సిలర్ షేక్ బాబుల్ అనారోగ్యంతో కొద్దిరోజులుగా కడప నగరంలో ఓ ప్రైవేటు హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటున్న గురువారం వార్డ్ కౌన్సిలర్ తమ నివాసానికి చేరుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర టిడిపి మాజీ కార్యదర్శి కాశీభట్ల సత్య సాయినాథ్, శర్మతో పాటు ఆయన అభిమానులు గురువారం తన స్వగృహంకు వెళ్లి బాబుల్ ను పరామర్శించారు. ఆరోగ్యపరంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బాబుల్ కు ఏ అవసరం వచ్చిన ఆదుకుంటానని, అండగా ఉంటాను అధైర్య పడవద్దని భరోసా తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయినాథ్ శర్మ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గోశాల ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రాయచోటి: గోవు దైవ స్వరూపమని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు.రాయచోటి మున్సిపల్ పరిధిలోని ఎగువ అబ్బవరంలో తిమ్మసాని సోదరులు ఏపీపీ జగన్ మోహన్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ ఆనంద రెడ్డి ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత ప్రజా గోశాలను జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథ రెడ్డి తో కలసి ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ప్రారంభించారు .ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఆవులను కాపాడాలని , నిత్యం వాటిని పూజించాలని, వాటి నుంచి లభించే పాలు, పాల పదార్థాలు పోషకాల సమాహారమని, గోమూత్రం కూడా అత్యంత పవిత్రమైనద న్నారు. ఎగువ అబ్బ వరం ప్రాంతం మరియు చుట్టు పక్కల పల్లెల్లో ఇళ్ల వద్ద గోవుల పెంపకానికి సౌకర్యాలు లేని పాడి రైతుల కోసం సౌకర్యాలతో కూడిన షెడ్డు కట్టించడం, పశుగ్రాసా న్ని సరఫరా చేయడం తదితర సేవలును చేప ట్టిన తిమ్మసాని సోద రుల సేవాభావం అభి నందనీయం, ఆదర్శనీ య మన్నారు. పశుసంవర్ధక శాఖ డిడి గుణశేఖర్ పిళ్ళై, ఏడి శివారెడ్డి, కౌన్సిలర్ చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, పొదలపల్లె గోపాల్ రెడ్డి, నాగన్న, సహదేవ పాల్గొన్నారు.

# వైసీపీ పతనం ఖాయం: టీడీపీ

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా టీడీపీ విజయం తధ్యమని వైఎస్‌జగన్ ఓటమి తధ్యమని అందుకు అభ్యర్థులను మారుస్తున్నారని గతంలో ప్రభుత్వ ఉద్యోగులను మార్చేవారని ఇప్పుడు వైఎస్ జగన్ 41 మందిని మార్చారని ఇప్పటికే వారు టీడీపీ, జనసేన పార్టీలతో టచ్‌లో ఉన్నారని ఒంటిమిట్ట మండల బీసీ నాయకులు, కొత్తమాధవరం మాజీ ఉప సర్పంచ్ బోగా శంకరయ్య అన్నారు. గురువారం ఆయన విశాలాంధ్రతో మాట్లాడు తూ వైసీపీ ప్రజా సేవ చేయడంలో పూర్తిగా విఫలమైం దని ఆయన దుయ్యబట్టారు. వైసీపీ కేవలం తనఅధికా రం నిలబెట్టుకునేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తుం దని ఆ పార్టీకి భవిష్యత్‌లేదని ఆయన తెలిపారు. ఇప్పటికే దాదాపు వంద మంది వైసీపీ కార్యకర్తలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు టీడీపీ, జనసేన పార్టీలతో టచ్‌లో ఉన్నారని వైసీపీ ఖాళీ కావడం తధ్యమని ఆయన జోస్యం చెప్పారు. రాబోయే రోజుల్లో లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రతో జనమంతా టీడీపీ వైపే చూస్తున్నారని ఇప్పటికే వైసీపీ సర్పంచ్‌లంతా ఖాళీ జేబులతో గ్రామాలలో బల్బు, మురికిగుంటల్లో బ్లీచింగ్ చల్లే పాపాన పోలేదని ఆయన దుయ్య పట్టారు. ఇలాంటి ప్రభుత్వాన్ని ఎప్పుడు చూడలేదని సర్పంచ్‌లకు ఎప్పుడు నిధులు ఉండేవని జగన్ సీఎం అయ్యాక సర్పంచ్ నిధులు ఖాళీ చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో బీసీలకు పెద్ద ఎత్తున బీసీ కార్పొరేషన్ ఉండేదని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కార్పొరేషన్లు ఉండేవని వాటికి నిధులు ఉండేవని వాటి ద్వారా యువతను ఆర్థికంగా ఎదుగుదల చేసేవారని అలాంటి నిధులు ఖాళీ చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. 2024 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఘనవిజయం సాధిస్తుందని వైసీపీ పతనం ఖాయమని జరుగుతున్న సంకేతాలు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వైసీపీ నాయకులు టీడీపీ, జనసేన పార్టీలతో టచ్‌లో ఉంటున్నారని సంక్రాంతి తరువాత వైసీపీ ఖాళీ అవుతుందని బోగా శంకరయ్య జోస్యం చెప్పారు.

## హత్యాయత్నం, ఎస్సీ ఎస్టీ కేసు నమోదు

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె స్థానిక పోలీస్ స్టేషన్లో హత్యాయత్నం కేసు నమోదు అయినట్లు పోలీసులు గురువారం తెలిపారు. కె.వి పల్లి మండలం తూ మాదిగ పల్లెకు చెందిన బెత్తం పూరి నాగరాజు రాయవరం సమీపంలోని మామిడి కాయల మండీ దగ్గర ఉండగా రాయవరం కు చెందిన పటాన్ ఇంతియాజ్‌తో పాటు మరో ఏడు మంది కిడ్నాప్ చేసి చంపాలని ప్రయత్నించారని, కులం పేరుతో దూషించడంతో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నా రు.బెత్తం పూరి నాగరాజు గత ఐదు సవత్సరాలుగా రాయవరంలో నివాసం ఉంటున్నారు. ఈ మేరకు ఎస్సీ ఎస్టీ కేసు, హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ప్రతి పౌరుడూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-గాలివీడు: ఓటు హక్కును వినియోగించు కోవడం ప్రతీ పౌరుని కర్తవ్యం అని ఆర్.ఐ బాలాజీ అన్నారు. గురువారం మండలకేంద్రం లోని బస్టాండ్ వరకు విద్యార్థులు, స్థానిక ప్రజలతో కలిసి ప్లకార్డు లు చేతబట్టి ఓటు యొక్క ప్రాధా న్యతపై ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వీప్ ఆధ్వర్యంలో ఈఆర్వో రంగస్వామి ఆదేశానుసారం ఓటు హక్కు వినియోగంపై అవగాహన సదస్సును నిర్వహించామ న్నారు.

# వెంకటేష్, జాన్‌బాబును సత్కరించిన ఫాస్టర్లు

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట బేతేలు చర్చి నందు రాజంపేట యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ వారి ఆహ్వానం వరకు రాష్ట్ర క్రైస్తవ విభాగం వైఎస్ఆర్ పార్టీ జాయింట్ సెక్రెటరీ పి వెంకటేష్ గారిని గారికి అన్నమయ్య జిల్లా వైయస్సార్ పార్టీ చైర్మన్ బోనాసి జాన్ బాబు గారిని నియోజకవర్గపు పాస్టర్లతో సమావేశమై ప్రభుత్వము క్రైస్తవులకు చేస్తున్న ప్రయోజనాలను వారికి తెలియపరచడం జరిగినది రాజంపేట సమా ధుల స్థలము కాంపౌండ్ వాల్ళు క్రిష్టియన్ కమిటీ భవనము నిర్మాణానికి గౌరవ శాసనసభ్యులకు గౌరవ రాజంపేట పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని వారికి తెలియజేయడం జరిగినది క్రైస్తవ సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని భారత దేశంలో మొదటిసారిగా పాస్టర్లు గౌరవించి గౌరవ వేతన మంజూరు చేసినది ప్రభుత్వం తరఫున క్రిస్మస్ పండుగను జరిగించినందుకు ముఖ్య మంత్రివర్యులకు పాస్టర్ల అందరూ కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోతున్న ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పాస్టర్ల అందరూ సహకరిం చాలని రాజంపేట పార్లమెంట్ శాసనసభ్యులకు పార్లమెంట్ సభ్యులు గౌరవ మిత్ర రెడ్డికి ఇవ్వాలని వారి కొరకు ప్రార్థిం చాలని జానుబాబు కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు దయ ప్రేమ సాగర్, మార్టిన్ పాస్టర్ మార్టిన్ లూథర్ , పాస్టర్ ప్రేమ్ కుమార్, పాస్టర్ ఫిలోమాన్, పాస్టర్ విజయ్ కుమార్, పాస్టర్ జీవ ప్రకాష్, పాస్టర్ జాన్ , తదితరులు పాల్గొన్నారు పలువురు పాల్గొన్నారు.

## 24న చంద్రబాబు పీలేరుకు రాక?

విశాలాంధ్ర-పీలేరు:- త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఈనెల 24న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పీలేరుకు విచ్చేయుచున్నారని రాజకీయ వర్గ విశ్వసనీయ సమాచారం. గతంలో పీలేరులో టిడిపి కంచుకోటగా ఉన్న సందర్భాన్ని దృష్టిలో ఉంచుకొని రానున్న ఎన్నికలలో పీలేరులో 2024 లో టిడిపి జెండా ఎగురావేయాలని అభివృద్ధి, సంక్షేమం టిడిపి- జనసేన సంయుక్త కలయిక లో వచ్చిన మేనిఫెస్టోను ప్రజలకు వివరించి ఎన్నికల శంఖారావాన్ని పూరించనున్నట్లు సమాచారం.

## జగనన్న చెప్పాడంటే, చేస్తాడంతే

### కౌన్సిలర్ ఇర్ఫాన్ బాషా

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: 13 వ వార్డులో పెంచిన పెన్షన్లు అవార్డు కౌన్సిలర్ ఇర్ఫాన్ బాషా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ 3000 పెంచా రన్నారు. జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణం త్వరలో పూర్తి చేయిస్తామని ప్రజలకు వివరించారు. వికలాంగుల పెన్షన్ దరఖాస్తు చేసుకోవడానికి సదరం స్లాట్స్ ఓపెన్ అయ్యాయని ప్రజలకు తెలియ చేశారు. ఈ సందర్భంగా వార్డులో ఏ సమ స్య ఉన్న తక్షణమే తన దృష్టికి తీసుకు రావాలన్నారు.

## జయహో బిసి కార్యక్రమానికి మండల నాయకులు

విశాలాంధ్ర -సుండుపల్లె : రాజంపేట నియోజకవర్గం సుండుపల్లి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కల్లె రెడ్డప్ప ఆధ్వర్యంలో సుండుపల్లి మండలంలోని బీసీలు మంగళగిరి తెలుగుదేశం పార్టీ ఆఫీసులో జరిగిన అటువంటి జయహో బిసి అనే కార్యక్రమంలో సుండుపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కల్లె రెడ్డప్ప. సుండుపల్లి మండల బీసీ అధ్యక్షులు. మాజీ ఎంపీటీసీ. బెల్లాల రమణయ్య జంగమ పార్లమెంట్ కన్వీనర్ శివ బాలయ్య ముడుంపాడు గ్రామ పంచాయతీ బూత్ కన్వీనర్. పందిపాటి శ్రీనివాసులు పెద్దిరేని కాలవ గ్రామపంచా యతీ. భూత్ ఇంచార్జ్. బొమ్మిశెట్టి రెడ్డప్ప సుండుపల్లి మండల ఐటీడీపీ ఛాంపియన్ మాచి రెడ్డి గారి పల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు ఎల్వీ రమణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గాలివీడు ఎస్సై బదిలీ



విశాలాంధ్ర-గాలివీడు: గాలివీడు ఎస్సై బి.వెంకట శివ కుమార్ బదిలీపై వెళ్లనున్నట్లు సమాచారం.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గాలివీడు ఎస్సైని అన్నమయ్య జిల్లా హెడ్ క్వార్టర్స్ కు బదిలీ చేసినట్లుగా తెలుస్తోంది.అయితే బదిలీపై వెళుతున్న ఆయన స్థానంలో ఎవరు భాధ్యతలు చేపడతారనేది ఇంకా స్పష్టత రావాల్సి వుంది.

## మాట తప్పని నాయకుడు జగన్: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం మాట తప్పని మడమ తిప్పని నాయకులు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో పెన్షన్లు లబ్దిదారులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి పరిపాలన సాగిస్తున్నారని కొనియాడారు. తెదేపా ప్రభుత్వ హయాంలో వృద్ధాప్య పెన్షన్లు పొందాలంటే ఎంత వ్యయప్రయాసలకు, ఇబ్బందులు గురిఅయ్యేవారన్నారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ధరఖాస్తు చేసుకున్న 20రోజులకే పెన్షన్లు లబ్దిదారులకు అందిస్తున్నారని అన్నారు. ప్రజలకు మేలుచేసే ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అని ప్రజలు కూడ ఈ విశయాన్ని గుర్తించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లక్ష్మిదేవి, కమీషనర్ వెంకటరమణయ్య, పట్టణ అధ్యక్షులు కామిశెట్టిబాబు, నాగేంద్రారెడ్డి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి కృషి: వరద

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కామనూరు గ్రామ పుల్లరి కమిటీ ద్వారా గ్రామ అభివృద్ధికి కృషి చేశామని మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి పేర్కొన్నారు. నెహ్రూ రోడ్డులోని తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వరద మాట్లాడుతూ ఇటీవల ఎమ్మెల్యే అహంకారంతో మాజీ ఎమ్మెల్యే అయిన తనపై గ్రామ పుల్లరి కమిటీపై విమర్శలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. కామనూరులో ఇసుక ఆ ప్రాంత రైతులకు ఉపయోగించుకున్నామని గ్రామ పుల్లరి కమిటీ ద్వారా వసూలు చేసిన రూ.70లక్షల రూపా యలు రూ.40లక్షలు గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించి అభివృద్ధి చేశామన్నారు. మిగిలిన రూ.30లక్షలు గ్రామ పుల్లరి కమిటీ అకౌంటులో ఉందన్నారు. ఈ విశయంపై ఎవ్వరితో అయిన ఎంక్వైరిని చేయించుకోవచ్చు అన్నారు. ఇసుక, మట్టి అమ్ముకొని సొమ్ము చేసుకునేది ఎవరో ప్రొద్దుటూరు ప్రజలందరికి తెలుసు అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల శివనాగిరెడ్డి, కామనూరు సర్పంచ్ గౌస్ పాల్గొన్నారు.

## జెఎన్‌టియు కళాశాలలో బీటెక్ ఫలితాలు విడుదల

విశాలాంధ్ర- పులివెందుల: స్థానిక జెఎన్‌టి యు కళాశాల లో డిసెంబర్ -2023 నెలలో నిర్వహించినటువంటి బీటెక్ మొదటి, రెండవ, మూడవ సంవత్సరం రెండవ సెమిస్టర్ (ఆర్20) సప్లిమెంటరీ, బీటెక్ మొదటి,రెండవ, మూడవ, నాలుగవ సంవత్సరం రెండవ సెమిస్టర్(ఆర్19)సప్లిమెంటరీ, బీటెక్ మొదటి,రెండవసంవత్స రం రెండవ సెమిస్టర్(ఆర్15) సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆర్.రమణా రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ యం.సూర్యనారాయణ రెడ్డిలు తెలిపారు. ఈ ఫలితాలను కొద్ది సమయంలోనే విడుదల చేసినందుకు పరీక్ష కేంద్ర విభాగాధిప తులైన ప్రొ డాక్టర్ ఎస్ హుస్సేన్ వలి మరియు డాక్టర్ యం.సాంబయ్య లను ప్రిన్సిపాల్ మరియు వైస్ ప్రిన్సిపాల్ అభినందించారు.పరీక్ష ఫలితాలను కళాశాల వెబ్ సైట్ లో పొందుపరిచామని, విద్యార్థులు వెబ్ సైట్ లో పరీక్ష ఫలితాలు తెలుసుకోవచ్చు అన్నారు. ఉత్తీర్ణులైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆర్.రమణారెడ్డి , వైస్ ప్రిన్సిపాల్ యం.సూర్యనారాయణ ,పరీక్ష కేంద్ర విభాగాల అధిపతులు, వివిధ డిపార్ట్మెంట్ ల విభాగాధిపతులు అభినందనలు తెలిపారు.

# స్కౌట్ శిక్షణతో విద్యార్థులలో దేశభక్తి పెంపొందుతాయి

విశాలాంధ్ర-గాలివీడు: స్కౌట్ శిక్షణతో విద్యార్థుల లో క్రమశిక్షణ, దేశభక్తి, అంకితభావం, ధైర్యసాహసాలు పెంపొందుతాయని అన్నమయ్య జిల్లా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సెక్రెటరీ మడితాటి నరసింహా రెడ్డి తెలిపారు. గురువారం ఉదయం గాలివీడు మండలం కేంద్రంలోని బాలుర, బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, గొండ్లపల్లి, నూలివీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ నూతన యూనిట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ ను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని గౌరవ కమిషనర్, డీఈవో ప్రధానోపాధ్యాయులను ఆదేశించడం జరిగింద న్నారు. అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం వారంలో రెండు పీరియడ్స్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కు కేటాయించడం జరిగిందన్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ లో 12 నుండి 32 మంది వరకు విద్యార్థులు ఉంటారన్నారు. పాఠశాలలో ఉన్న విద్యార్థుల సంఖ్య ఆధారంగా యూనిట్లను ఏర్పాటు చేసుకునే సౌలభ్యం ఉందన్నారు.తమ పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులలో ఒకరిని స్కౌట్స్ మాస్టర్ గా, మరొకరిని గైడ్స్ కెప్టెన్ గా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నియమించుకోవచ్చున్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ సర్టిఫికెట్ గల విద్యార్థులకు విద్య, ఉద్యోగ అవకాశాలలో ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం రిజర్వేషన్ సౌర్యం కలదన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు తగిన చర్యల చేపట్టాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో ఎం ఈ ఓ పిల్లి నాగరాజు, అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ లక్ష్మీకర్, ప్రధానోపా ధ్యాయులు మొహిద్దీన్ భాష, దుర్గేశ్వర్ రాజు, సుధాకర్, ఉపాధ్యాయులు మహేశ్వరయ్య, శివారెడ్డి, వెంకటయ్య, పిడిలు గంగరాజు, వాణిశ్రీ, వరదరాజ, ఫయాజ్ భాష తదితరులు పాల్గొన్నారు.

## 24వ రోజుకు చేరిన నిరసన

విశాలాంధ్ర-కమలాపురం : స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ఆవరణంలో ఏఐటి యుసి ఆధ్వర్యంలో గురువారం24వ రోజుకు నిరసన కార్యక్రమం నిర్వహించారు నాయకురాలు ఏఐటీయూసీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకు రాలు రాణి జ్యోతి ఆధ్వర్యంలో 24రోజు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడిలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ బెదిరింపులకు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ కాదని తెలిపారు. సిపిఎం జిల్లా నాయకుడు శ్రీనివాసరెడ్డి హాజరై ఉద్యమానికి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సిఐటియుసి ఆర్ లక్ష్మి నాయకురాలు వర్కర్స్ అండ్ హెల్పర్స్ పాల్గొన్నారు.

## షర్మిల స్వాగతిస్తున్నాం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : వైయస్ఆర్టిపి అధ్యక్షురాలు రాజశేఖర్ రెడ్డి గారి కుమార్తె అయిన షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని మన స్ఫూర్తిగా స్వాగతిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు చెప్పలి పుల్లయ్య ఓ ప్రకటనలో అన్నారు. షర్మిల రాకతో రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆయన తెలిపారు. షర్మిల కాంగ్రెస్లో చేరడం వల్ల కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్లో పూర్వ వైభవం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు ప్రాంతీయ పార్టీల పరిపాలన చూసిన తర్వాత కాంగ్రెస్ పార్టీ కావాలని కోరుకుంటు న్నారని తెలిపారు. ప్రత్యేక హోదా, రాయలసీమ స్పెషల్ ప్యాకేజీ కాంగ్రెస్ తోనే సాధ్యమని తెలిపారు.

# ఛలో విజయవాడను విజయవంతం చేయండి

విశాలాంధ్ర -సుండుపల్లె : మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది 20 వ తేదీ నుండి నిరవధిక సమ్మెలో ఉన్న కారణంగా వారి ఆర్థిక అవసరాల దృష్ట్యా మరియు ఛలో విజయవాడ కార్యక్రమము విజయవంత ము అవ్వాలని, వారి న్యాయపరమైన డిమాండ్లు సాధించు కొని రావాలని ఎస్టియూ సుండుపల్లి సంఘము తరపున మనస్ఫూర కోరుకుంటూ10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడము జరిగినది.ఈ సంద ర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లా డుతూ రాష్ట్రోపాధ్యాయా సంఘము ఉపాధ్యాయ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ ముందు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్ష కార్యదర్శి రవీంద్రా రెడ్డి, ఇస్మాయిల్ జిల్లా కౌన్సిలర్ ఆరిఫుల్లా, గణపతి, భీంలానాయక్, నాయకు లు, కృష్ణానాయక్, వెంట్రమన నాయక్ ఆర్థిక కార్యదర్శి మణికంఠ ప్రసాద్, సి.పి.యస్ కన్వీనర్ అంజద్ బాషా పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఆశా డే వేడుకలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండలంలోని పలుగురాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురు వారం ఆశా డే సంధర్భంగా డాక్టర్ చెన్నకేశవ రావు, డాక్టర్ ఘూన్సీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా విస్తరణ అధికారిణి భారతి మరియు హెల్త్ఎడ్యుకేటర్ మల్లయ్య, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం నుండి హాజరయ్యారు. లింగ నిష్పత్తి గురించి, ఆడపిల్లల శాతం జన్మించడం గురించి బేటిబచావో బేటి పడావో ప్రోగ్రాం గురించి పీసీ అండ్ సీఎన్‌డీటీ చట్టం 1994గురించి సమాజంలో ఆడపిల్ల అవశ్యకత గురించి భ్రూణ హత్యలు చేయడం, ప్రజలకు చట్టం గురించి అవగాహన కల్పించి ఆడపిల్లల శాతం పెంచాలని, తద్వారా లింగ అసమానతలు తగ్గించాలని, భ్రూణ హత్యలు చేయడం, ప్రజలకు చట్టం గురించి అవగాహన కల్పించి ఆడపిల్లల శాతం పెంచాలని, తద్వారా లింగ అసమానతలు తగ్గించాలని, భ్రూణ హత్యలు చేయి హాస్పిటల్స్ గురించి అధికారులకు తెలియజేయాలని మీడియా విస్తరణ అధికారిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి పీరయ్య, పబ్లిక్ నర్స్ ఆరోగ్య వెంకటసుబ్బమ్మ, సాలమ్మ, ఆరోగ్య పర్యవేక్షకురాలు, గ్రామ ఆరోగ్య క్లీనిక్ కమ్యూనిటీ ఆరోగ్య అధికారిణులు, ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెడిసిన్‌లో వేంపల్లి వాసికి మధురైలో సీటు

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లికి చెందిన భరద్వాజ రెడ్డికి మదురై లో మెడిసిన్ సీటు లభించింది. కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదని వేంపల్లికి చెందిన పి రాజగోపాల్ రెడ్డి ,సుజాత ల కుమారుడు డాక్టర్ భరద్వాజ్ రెడ్డి నిరూపించారు ఈయన ఎంసెట్ లో 1215 వ ర్యాంకు సాధించి కడప రిమ్స్ లో మెడికల్ సీటు సాధించి ఎంబీబీఎస్ పూర్తి చేశారు. అనంతరం ఏలూరు ఆశ్రమం మెడికల్ కాలేజీ లో ఎండి పిడియాట్రిక్ పూర్తి చేయడం జరిగింది. తమ బిడ్డ మధురై ప్రభుత్వ రాజాజీ మెడికల్ కాలేజీ లో నియోనటాలజీ విభాగంలో సీటు సాధించడం గర్వంగా ఉందని అతని తల్లిదండ్రులు ఈ సందర్భంగా వెల్లడించారు.

## అంజన్న సన్నిధిలో నంద్యాల ఎంపీ బ్రహ్మానందరెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: చక్రాయపేట మండలం గండిక్షేత్రంలో శ్రీవీరాంజనేయ స్వామి వారికి గురువారం నంద్యాల ఎంపీ పి బ్రహ్మానందరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గండికి విచ్చేసిన బ్రహ్మానంద రెడ్డికి ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. ఆల య ప్రధాన అర్చకులు కేసరి స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించిన పిమ్మట తీర్థ ప్రసాదాలు, స్వామివారి చిత్ర పటం అందించి శేష వస్త్రంతో వేద ఆశీర్వచనం చేసినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి తెలిపారు.

## మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి: చైర్మన్

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని చైర్మన్ గోటూరు చిన్నప్ప వెల్లడించారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో గురువారం ఆయన పాలక మండలి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఇప్పటి వరకు మార్కెట్ కమిటీ అభివృద్ధి కోసం అనేక సేవలు అందించానన్నారు. మున్ముందు కూడా మరిన్ని చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. సమావేశంలో మార్కెట్‌యార్డు కమిటీ వైస్ చైర్మన్ కంచర్ల సర్వోత్తమరెడ్డి, కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాబుల్‌ను పరామర్శించిన పుత్తా

విశాలాంధ్ర -కమలాపురం : నగరంలోని 12వ వార్డు టిడిపి కౌన్సిలర్ బాబుల్‌ను పరామర్శ తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి టిడిపి కౌన్సిలర్ బాబుల్ గురువారం తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర ఉపాధ్యక్షుడు నగరంలోనిబాబుల్ నివాసానికి చేరుకొని టిడిపి కౌన్సిలర్ బాబుల్నుపరామర్శ ఆరోగ్యం అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్బాషా కాపు ప్రచార నాయకుడు దాది రామయ్య నియోజకవర్గం రైతు అధ్యక్షుడు చాపాడు ప్రభాకర్ రెడ్డి రెడ్డి కరీం సఖి కార్యకర్తలు పాల్గొన్నారు.

## మదనపల్లి జిల్లా చేయడమే ప్రధాన ధ్యేయం :పిటీయం శివ

**విశాలాంధ్ర-మదనపల్లి:**ఆంధ్ర రాష్ట్రంలో ప్రజా సేవా విలువలు, ప్రజా స్వామ్యాన్ని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కూని చేసి ఎక్కడ కూడా వ్యక్తి స్వేచ్ఛ,స్వాతంత్రం లేకుండా ప్రభుత్వం నడుస్తొందని, రాబోయే కురుక్షేత్ర సంగ్రామంలో జనసేన టీడీపీ పార్టీలకు మద్దతు ఇవ్వమని మిత్రులు, ఉద్యమం సహచరులు, సమాజం పట్ల అంకిత భావం ఉన్న పీటీఎమ్ శివ ప్రసాద్ , బాస్ అధినేత ని వ్యక్తి గతంగా కలసి మాకు రాబోయే ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు ఇవ్వమని కొరడానికి జనసేన నాయకులు కార్యకర్తలు కలిసి ఆయన కార్యాలయం కి రావడం కలవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. మదనపల్లి, తంబళ్లపల్లి, పీలేరు, పుంగనూరు ప్రజల ఆత్మభిమానాన్ని ఇప్పుడున్న ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రి కలసి అన్ని అర్హతలు ఉన్న మదనపల్లిని జిల్లా గా చేయకుండా ద్రోహం చేస్తే జనసేన బాస్ అన్ని పార్టీలు కలసి పోరాటం చేయండి జరిగిందన్నారు. ఈ సంధర్భంగా జనసేన టీడీపీ సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు కాగానే పవన్ కళ్యాణ్‌తో, చంద్రబాబు తో మాట్లాడి మదనపల్లి ని జిల్లా ప్రకటిస్తాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం, రాష్ట్ర చేనేత విభాగ ప్రధాన కార్యదర్శి అడపా సురేంద్ర, పట్టణ అధ్యక్షులు నాయని జగదీష్, రూరల్ ఉపాధ్యక్షులు చంద్రశేఖర, రాజారెడ్డి,పట్టణ సెక్రటరీ నాగవేణి, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆది నారాయణ, లవన్న, పట్టణ ప్రధాన కార్యదర్శి నవాజ్, పట్టణ సెక్రటరీ జనార్ధన్, సెక్రటరీ అర్జున, చంద్ర, నరేష్, దినకర్, సత్య తదితరులు పాల్గొన్నారు.

## షర్మిల చేరడంతోఆంధ్రలో కాంగ్రెస్ మంచి రోజులు

**విశాలాంధ్ర-మదనపల్లి** : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌లకు ఒక మంచి రోజు, పార్టీ బలపడటానికి ఒక మైలు రాయి మాజీ సీఎం, దివంగత నేత వై ఎస్ రాజశేఖర్ రెడ్డి తనయ వై ఎస్ షర్మిలమ్మ ప్రియతమ నాయకులు ఏఐసీసీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ,కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు ఖర్గె ఆధ్వర్యంలో పార్టీ కండువా వేసుకొని పార్టీ లో చేరడం మదనపల్లి నియోజకవర్గం నాయకులు యస్ రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో నాయకులు, కార్యకర్తలు స్విట్స్ పంచుకొని ఆనందాన్ని పంచుకోవడం జరి గింది. ఈ కార్యక్రమం లో మదనపల్లి మండల అధ్యక్షులు వై సురేంద్ర రెడ్డి, మదనపల్లి టౌన్ మహిళా నాయకురాలు ఈశ్వ రమ్మ, మహెబూబ్ పిర్, షేక్ అన్వర్, సమీర్, వై రవి, పాలెటి, రమణ, సైయద్, బయ్యారెడ్డి, అర్భాజ్, అమిర్ జాన్, వెంకటరమణ, భానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## దాడి కేసులో ఇద్దరికీ 9 నెలల జైలు శిక్ష

**విశాలాంధ్ర-మదనపల్లి** :దాడి కేసులో ఇద్దరికీ 9 నెలలు జైలు శిక్ష విధిస్తూ మదనపల్లి ఏజేసిజే కోర్టు న్యాయమూర్తి అసిఫా సుల్తానా గురువారం సాయంత్రం తీర్పు చెప్పారు. ఏపీపీ ఉమాదేవి కథనం మేరకు.. కురబలకోట మండలం, చెన్నామరి మిట్టకు చెందిన బి. రెడ్డిశేఖర్ రెడ్డి(35) బీ కొత్తకోట మండలం, గట్టు పంచాయితీ సీతివారిపల్లిలో ఉంటున్న మామ, భార్యపై 2021 లో అదే ఊరికి చెందిన చిన్న రెడ్డప్ప సాయంతో రెడ్డిశేఖర్ రెడ్డి దాడి చేసి ఆపై హత్య హత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ ఘటనలో నిందితులను అప్పటి బి కొత్తకోట పోలీసులు రెడ్డిశేఖర్ రెడ్డి, చిన్నారెడ్డిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారన్నారు.

### మందు బాబు దాడి :మహిళ పరిస్థితి విషమం

**విశాలాంధ్ర-మదనపల్లి** :మందు కోసం ఒంటరి గున్న మహిళపై ఓ మందు బాబు కర్రతో దాడి చేయడంతో ఆమె పరిస్థితి విషమంగా మారింది. పెద్దమండెం మండలంలో గురువారం చోటు చేసుకుంది. మండలంలోని దట్టే నాయక్ తండాకు చెందిన పార్వతమ్మ ఇంట్లో వంటరిగా ఉండడాన్ని గుర్తించి అదే గ్రామంలో కాపురం ఉంటున్న కిట్టా నాయక్ పాత కక్షల నేపథ్యంలో మందు కోసం పార్వతమ్మతో గొడవపడి కర్రతో విశిక్షణా రహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచి పరారయ్యాడు. అపస్మారక స్థితిలో పడి ఉన్న ఆమెను సాయంత్రం ఇంటికి వచ్చిన కుటుంబీకులు గుర్తించి వెంటనే తంబళ్లపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## జగన్ మాటలను తల్లి, చెల్లి నమ్మరు - ఇక ప్రజలేం నమ్ముతారు : టీడీపీ

**విశాలాంధ్ర మదనపల్లి** : సీఎం జగన్మోహన్ రెడ్డి మాయ మాటలను ఆయన తల్లి, చెల్లే నమ్మరు ఇక ప్రజలేం నమ్ముతారంటూ టీడీపీ రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్ ఎద్దేవా చేశారు. గురువారం స్థానిక పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదవులు, అధికారం ఎవరికీ శాశ్వి తం కాదన్నారు. అధికారం కోసం తల్లి, చెల్లిని పక్కన పెట్టిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుం దన్నారు. ఎప్పుడైతే ఈ ఇద్దరినీ పక్కన పెట్టి పాలన సాగించాడో అప్పుడే ప్రజల్లో కూడా ఆయనపై ఉన్న నమ్మకం పోయిందన్నారు. తప్పుడు వాగ్దానాలు, అమలుకాని హామీలతో గద్దెనెక్కి ప్రజలను మోసం చేశాడని విమర్శించారు. ప్రజా ద్రోహి జగన్ కు రోజులు దగ్గర పడ్డాయని వచ్చే ఎన్నికల్లో ఓడించి ఇంటికి పంపేందుకు జనం సిద్ధంగా ఉన్నారని వివరించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో టిక్కెట్ల కేటాయింపులో సిట్టింగ్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, సీనియర్ నాయకులకు అన్యాయం చేస్తున్నాడని తప్పుబట్టారు. దాంతో వైసీపీ శ్రేణులు పెద్దసంఖ్యలో టీడీపీలో చేరుతున్నట్లు వివరించారు. వైసీపీలో వలసలు మొదలయ్యాయని దీంతో టీడీపీకి జనబలం పెరుగుతున్నట్లు స్పష్టం చేశారు. వై నాట్ 175 అని గర్వంగా మాట్లాడిన జగన్‌కు ఓటమి భయం పుట్టుకుందన్నారు. టీడీపీలో చేరికలను చూసి వణుకుతున్నాడని ఆరోపించారు. 2024 ఎన్నికల్లో టీడీపీ-జనసేన విజయం సాధించి సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామంటూ ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాటకొండ మధుబాబు ప్రతాప్, రాజన్న, రాంబాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైఎస్ షర్మిల కాంగ్రెస్‌లో చేరడం హర్షణీయం

### ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు అమృత్ తేజ

**విశాలాంధ్ర-పీలేరు:**నేడు జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, యువనేత రాహుల్ గాంధీ సమక్షంలో జాతీయ కాంగ్రెస్ పార్టీలో వైఎస్సార్ టిపి పార్టీని విలీనం చేసి కాంగ్రెస్ పార్టీ లో వైఎస్ షర్మిల గారు చేరడం హర్షణీయం అని ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ అన్నారు. ఈ సందర్భంగా అమృత్ తేజ మాట్లాడుతూ రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలి అనేది వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆఖరి కోరిక అని ఆయన ఆఖరి కోరికను నెరవేర్చడానికి కాంగ్రెస్ పార్టీ తో కలసి పని చేయాలి అని వైఎస్ షర్మిలమ్మ నిర్ణయం తీసు కోవడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. రాబోయే 2024 ఎన్నికలలో అంధ్రప్రదేశ్ రాజకీయాలలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య పాత్ర వహిస్తుంది అని తెలిపారు. ఎందుకంటే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో నడవాలంటే అది ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా,విభజన హామీలు నెరవేరాలంటే కేంద్రంలో మరియు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ కి ప్రత్యేక హెూదా వస్తేనే ఇక్కడ ఉన్న యువత, విద్యార్థులకు ఉపాధి అవకాశాలు మెండుగా వస్తాయి అని ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్లోని ప్రజలకు తిరిగి సంక్షేమ పథకాలు అమలు కావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని అప్పుడే రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులో ఉంటాయని తెలిపారు. దేశంలోనే సెక్యులర్ పార్టీ ఏదైనా ఉందంటే అది ఒక్క కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లి మళ్ళీ ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవంతీసుకొస్తామనితెలిపారు...

## ఏవిఆర్ విద్యార్థులు బియ్యం వితరణ

**విశాలాంధ్ర-పీలేరు:** స్థానికంగా పీలేరు పట్టణంలో ఉన్న ఏవిఆర్పాఠశాల విద్యార్థులు బియ్యం వితరణగా కరోనా కష్టకాలంలో పేదలకు ఎన్నో సేవా కార్యక్రమాలు మేము సైతం సమాజం కోసం స్వచ్ఛంద సంస్థకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో, ఏవిఆర్ ప్రిన్సిపాల్ శోభ ప్రకాష్ మాట్లాడుతూ, మానవసేవే మాధవ సేవ అని విద్యార్థులు విద్యార్థి దశ నుండి సేవ గుణాన్ని అలవర్చుకోవాలని, పేద వారిపై వికలాంగులపై దయ గుణాన్ని కలిగి ఉండాలని,తెలియజేశారు ఈ కార్యక్రమంలో మేము సైతం ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు ఫౌండేషన్ సెక్రటరీ మోదిన్ భాష ట్రెజరర్ షాజహాన్ సయ్యద్ బాషా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆర్ఐపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలి

### ఎస్సీ సంఘాల నాయకులు డిమాండ్

**విశాలాంధ్ర-పీలేరు:** స్థానిక పోలీస్ స్టేషన్ ముందు ఎస్సీ నాయకులు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా ఎస్సీలఅనుభవంలో ఉన్న రేగల్లు గ్రామం శెట్టిపల్లి కి చెందిన గ్రామకంతం సర్వే నెంబర్ 284 /6లో 0.55 సెంట్ల భూమిని కూరపర్తివారిపల్లి నివాసియైన ఇట్లం చంద్రారెడ్డి ఆభూమి తనదేని దానిని స్వాధీనం చేసుకొనుటకు మండల ఆర్.ఐ,చాణుక్య, వి.ఆర్.ఓ, మునిశ్వర రావు, సర్వేయర్ వినోద్,ల సహకారంతో గ్రామస్థులు ఇండ్ల వద్ద లేని సమయంలో జేసిబి సహాయంతో భూమిలో ఉన్న సుమారు 20 కొబ్బరి చెట్లను,రెండు గడ్డివాములను,ఇటుకలను,బండలను, విరగొట్టి,ధ్వంసం చేసి సుమారు ఎనభైవేల రూపాయల ఆస్తి నష్టం కలిగించారని ఆవేదన వ్యక్తం చేశారు. శెట్టిపల్లికి చెందిన జి,గంగయ్య సర్వే నెంబర్ 284/1 విస్తీర్ణం 0.35 సెంట్లు, జి,వెంకటేష్ సర్వే నెంబర్ 284/ విస్తీర్ణం 0.35 సెంట్లు భూమిని పూర్వీకుల నుండి తామే సాగు చేస్తున్నామని వారి వద్ద గల పత్రాలను రెవెన్యూ సిబ్బందికి చూపించిన వారు లెక్క చేయకుండా దురుసుగా వ్యవహరిస్తూ ఆర్.ఐ, చాణుక్య వారిపట్ల అమర్యాదగా ప్రవర్తిస్తూ మీకు దిక్కు ఉన్న చోట చేప్పుకోండి,మీకు చిప్పకూడు తినిపిస్తానని వారి పట్ల అసభ్యంగా ప్రవర్తించాడన్నారు.అనంతరం చంద్రారెడ్డి అతని కుమారులు వెంకటేశ్వర రెడ్డి,మహాదేవ రెడ్డి,లు నానా దుర్భాషాలాడుతూ వారిని కులపేర దూషిస్తూ వారి భూమిలో వారు సాగు చేస్తున్న ఉలవ పంటను ట్రాక్టర్, జేసిబిలతో తొక్కించారన్నారు. భాద్యులు ఎంతటి వారైనా ఉపేక్షించకుండా వారిపై ఎస్సీ/ ఎస్టీ అట్రాసిటీ కేస్ నమోదు చేయాలని పీలేరు సబ్-ఇన్స్పెక్టర్ కె,నరసింహుడుకు బాధితులు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మాలమనాడు రాయల సీమ జిల్లాల సహాయ కార్యదర్శి నగరిమడుగు సుభాష్, భారతీయ అంబేడ్కర్ సేన జిల్లా కో-కన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు,మాలమహనాడు సీనియర్ నాయకులు కె గట్టప్ప, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్, జి,గంగయ్య, జి,వెం కటేష్,యస్,రెడ్డెప్ప, సిద్దయ్య, హేమలత, శ్రీదేవి, కరుణాకర్,నారాయణ, వెంకటరమణ, తదితరులుపాల్గొన్నారు.

## పెంచిన పెన్షన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే చింతల

**విశాలాంధ్ర-కలికిరి:** రాష్ట్రంలోని వృద్ధులకు, వితంతువులకు, దివ్యాంగులను సంరక్షించుకోవడమే వైకాపా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని అందులో భాగంగా సీఎం వైఎస్ జగన్మో హన్ రెడ్డి వృధ్యా పింఛన్ కానుకను 3వేలకు పెంచి నట్లు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. గురువారం స్థానిక టమోటా మార్కెట్ యర్డ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వృద్ధాప్య పింఛన్ కానుకను ఆయన లబ్దిదారులకు పంపిణి చేశారు. చింతల రామచంద్రారెడ్డి ఈ సంధర్భంగా వారిని ఉద్దేశించి మాట్లాడుతూ గత చంద్ర బాబు ప్రభుత్వంలో ప్రతి నెలకు వెయ్యి రూపాయలు మాత్రమేయ అందించే వారని గుర్తుచేశారు. 2024లో మళ్లీ జగన్మోహన్ రెడ్డి సీఎం గా గెలిపించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ ఫెడ్ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి, ఎంపీపీ నూర్జహాన్, జడ్పిటిసి పద్మజ, సింగల్ విండో చైర్మన్ నల్లారి శేఖర్ రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ చింతల రమేష్ రెడ్డి, ప్రత్యేక ఆహ్వానితులు రత్నశేఖర్ రెడ్డి, మైనార్టీ యువ నాయకులు వేంపల్లి బావాజీ, వార్డ్ నెంబర్ ఖాదర్ బాషా , విశ్వనాథ, ఎంపీడీవో గంగయ్య, తహసిల్దార్ భాగ్యలత, కార్యకర్తలు మధు ,షామీర్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

**విశాలాంధ్ర-కలికిరి:**కలికిరి మండలం, పత్తేగడ పంచా యతీ, బాలయ్యకుంట వడ్డిపల్లి గ్రామ కాపురస్థుడు అమర నాథ, 37 సంవత్సరాలు, వ్యవసాయం చేయ డానికిగాను అక్కడక్కడ కొంత డబ్బులు అప్పు చేశారు. టమోటా పంట వేయగా అందులో పూర్తిగా నష్టం వచ్చినందున తాగుడుకు బానిసై అప్పులు ఏ విధంగా తీర్చాలి అని మనస్తాపం చెందారు. బాధపడుతూ మద్యం సేవించి ఇంటికి వెళ్ళగా, అతని భార్య లావణ్య ఈ విధంగా త్రాగుతూ ఉంటే అప్పులు ఎలా తీరుస్తావు అని అడిగింది. వారి మధ్య కొంత వాదులాట జరిగి, అమరనాథ ఇంటిలో ఉరి వేసు కుని కున్నాడు. ఎంతసేపటికీ భర్త తలుపు తీయనందున, భార్య, పిల్లలు మరియు బందువులు తలుపు గడి పగలగొట్టి లోపలి వెళ్లి ఉరి వేసుకుని వ్రేలాడుతూ ఉండిన అమరనాథను క్రిందకు దించి కలికిరి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుని రాగా డాక్టరు పరిశీలించి అప్పటికే అతను చనిపోయినాడని చెప్పినాడు. ఈ విషయముగా మృతుని భార్య లావణ్య పిర్యాదుపై కలికిరి యస్ ఐ యస్ కే రహీముల్లా ఆదేశాలపై మధుసూదనాచారి కేసు నమోదు చేసినారు. కలికిరి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో మృతునిపై శవ పంచనామా జరిపి, పి యం పరీక్ష అనంతరం అంత్యక్రియల నిమిత్తం మృతదేహానికి బందువులకు అప్పగించి, సంగటనా స్థలమును పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎ యస్ ఐ మధుసూదనాచారి తెలిపారు.

## గురుకుల పాఠశాలలో వైద్య శిబిరం-డాక్టర్ రమేష్ రెడ్డి

**విశాలాంధ్ర-పీలేరు:**చేతులు సబ్బుతో రుద్ది కడిగితే అంటు వ్యాధులకు ఆదిలోనే అడ్డుకట్ట వేయవచ్చునని డాక్టర్ రమేష్ రెడ్డి బాలికలకు సూచించారు.గురువారం పి హెచ్ సి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ రమేష్ రెడ్డి,వారి పార మెడికల్ సిబ్బందితో కలిసి ఏ.పి.బాలికల గురుకుల పాఠశాల పీలేరు బాలికలకు,ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమగు మందులు పంపినిచేశారు. ఆరుమందికి, తేలిక పాటిఒళ్లునొప్పులు,తలనొప్పులు,గొంతునొప్పి లాంటి చిరు వ్యాధులకు మందులు ఇచ్చి నివారణ చర్యల్లో భాగంగా సూచనలిచారు .కార్యక్రమంలో ప్రిన్సిపాల్లోకేశ్వరి, హెచ్ ఇ, కొండయ్య, సబ్ యూనిట్ అధికారి విద్యాసాగర్, శ్రీనివాసులు,పర్యవేక్షకులు కుసుమ, పామున్నీసా, లావణ్య, టీచర్స్,ఆశా కార్యకర్తలు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆశాలను మెడికల్ ఉద్యోగులుగా గుర్తించాలి

**విశాలాంధ్ర-పోరుమామిళ్ల :** ఆశా కార్యకర్తలకు 15 వేల రూపా యల గౌరవ వేతనంతో పాటు ప్రభుత్వసెలవులు,సంక్షేమ పథకా లు,రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిడుగుమస్తాన్, మండల కార్యదర్శి సపా, సునీల్ కుమార్, ఆశా యూనియన్ నాయకులు ఖతీజాభి, చెన్నమ్మ,లు పేర్కొన్నారు. కడపజిల్లా పోరుమా మిళ్ళ మండలం టెకూరుపేట లోని ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలోఆశా కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం డాక్టర్ శ్రీవిద్య మేడంకు , సాదు వెంకటేశ్వర్లు, విన్నతి పత్రం ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు వీరాంజనమ్మ , వెంకట లక్ష్మమ్మ, మహబూబ్ చాంద్, వెంకట సుబ్బమ్మ, జయంతి, విజయ, రజిని, సైదాబీ, ఆదిలక్ష్మి, కుమారి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ పెన్షన్ కానుక

**విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ :** బి కోడూరు మండలం ఎంపీడీవో ఆఫీస్ నందు వైయస్సార్ పెన్షన్ కానుక కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా లబ్ధిదారులకి ఇకపై ప్రతినెల రూ.3000 పెన్షన్‌ను ఎమ్మెల్యే డాక్టర్ సుధ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యువనాయ కులు ఆదిత్య రెడ్డి, జడ్పిటిసి దావిద్, ఎంపీపీ చెన్నమ్మ, రామకృష్ణారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ మునిరెడ్డి, ఎంపీడీవో, నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన 75 కుటుంబాలు

**విశాలాంధ్ర-పెద్దముడియం :** పెద్దముడియం మండలం జె. కొట్టాలపల్లె గ్రామంలో జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి 75 కుటుంబాల వైసీపీ నాయకులకు తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు యనమల కృష్ణారెడ్డి, గడ్డం శేఖర్ రెడ్డి, సగిలి రఘునాథ రెడ్డి విజయ రాంరెడ్డి భాష, వెంకట్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, పరమేశ్వర రెడ్డి, భుచి రెడ్డి, రవి, రామచంద్రుడు, సునీల్ నాగేంద్ర, నాగరాజు, నాగమయ్య, శివ కేశవ రెడ్డి, పెద్ద మాబు, వెంకటరమణ, కాళావతి, దానము, వెంకటేశ్వర్లు, బాషా, రాముడు, షుకుర్,పుల్లారెడ్డి, తులసిరెడ్డి, తదితర కుటుంబాలను పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా భూపేష్ సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా జగన్ రెడ్డి విఫలమయ్యారని ఆయన పిచ్చి తుగ్లక్ పాలనతో ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధం అయ్యారన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి నన్ను ఎమ్మెల్యేగా చంద్రబాబుని ముఖ్యమంత్రిగా గెలిపించాలని అప్పుడే రాష్ట్రంతో పాటు మన నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారాయణ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శివనాథ్ రెడ్డి, చంద్రమౌళి రెడ్డి, శివా రెడ్డి, మస్తాన్, పేతురు, వంగల బ్రహ్మానందరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, రామసుబ్బా రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, నాయకులు,పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం జగన్

## రాష్ట్ర హౌసింగ్‌బోర్డు డైరెక్టర్ ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి

**విశాలాంధ్ర-ఒంటిమిట్ట :** ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి వారి కుటుంబీకులు ఎవరైనా ఇచ్చిన మాట తప్పదని మడమ తిప్పదని ఇచ్చిన మాట నిలబెట్టుకుంటారని అందుకు నిదర్శనం జగన్‌మోహన్‌రెడ్డి పాదయా త్రలో చెప్పిన మాట అవ్వాతాతలకు వికలాంగులకు ఒంటరి మహిళలకు రూ.3వేలు పింఛన్ పెంచి మాట నిలబెట్టుకున్నారని రాష్ట్ర హౌసింగ్‌బోర్డు డైరెక్టర్ ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పెంచిన మూడువేల పెన్షన్ నగదును గురువారం నాడు రాజగోడుపల్లి గ్రామంలో రాష్ట్ర హౌసింగ్ బోర్డు డైరెక్టర్ ఇరగం రెడ్డి సుబ్బారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాట తప్పడు మడమ తిప్పడు అనేందుకు వృద్ధాప్య పెన్షన్ పెంచడమే ఇందుకు నిదర్శనమని చెప్పిన మాట ప్రకారం వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు ఒంటరి మహిళల కు 3000 రూపాయలు పింఛన్ పెంచిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని రాష్ట్రంలో నవరత్నాల ద్వారా రాష్ట్ర ప్రజలకు భారతదేశంలోనే ఎక్కడ లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు పెట్టి ప్రజలను ఆర్థికంగా ఆదుకున్న ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డిని ఇలాంటి ముఖ్యమంత్రి కావడం మన రాష్ట్ర ప్రజల అదృష్టమని ఆయన అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులను బలపరిచి ఓటేసి తిరిగి మరోసారి జగన్మోహన్ రెడ్డిని రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని ఆయన అన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్నా దురుద్దేశంతో గ్రామీణ ప్రాంతాల్లోని కుటుంబాలలో చిచ్చుపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఇలాంటివారిని చీదరించుకున్న రోజులు దగ్గర పడ్డాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగ పేరూరు సర్పంచ్ కూండ్ల ఓబుల్ రెడ్డి, గొల్లపల్లి సర్పంచ్ గొల్లపల్లి సర్పంచ్ దున్నదల లక్ష్మీనారాయణ రెడ్డి, కొండమాచపల్లి సర్పంచ్ శివ నారాయణ, సాలాబాద్ ఉపసర్పంచ్ గొల్ల వెంకటేశ్వర్ రెడ్డి, రవి చంద్రారెడ్డి, నాగార్జున రాజు, చంద్రశేఖర్ రాజు, సీతాపురం వైఎస్ఆర్ సీపీ నాయకులు బాబు, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అవ్వ , తాతల సంతోషమే జగనన్న లక్ష్యం : మేడా

**విశాలాంధ్ర-రాజంపేట:** అవ్వ, తాతల సంతోషమే లక్ష్యంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నడుస్తోందని శాసన సభ్యు లు మేడా వెంకట మల్లి ఖార్జున రెడ్డి తెలిపారు. గురువారం పురపాలక కార్యాలయం నందు నూత న పింఛన్లు పంపిణీ కార్యక్రమం మరియు పెంచిన వైయస్సార్ పెన్షన్ కానుకను మేడా వెంకట మల్లిఖార్జున్ రెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేడా మల్లిఖార్జున్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి అవ్వ , తాతలు, వికలాంగులు , వితంతువుల సంతోషమైన జీవితం గడపడమే లక్ష్యంగా వారి జీవన ప్రమాణంలో మార్పు తీసుకువచ్చే విధంగా వైయస్సార్ పెన్షన్ కానుకను అందచేయడం జరుగుతున్నదన్నారు. తాను చేపట్టినటువంటి ప్రతి అంశాన్ని ఆచరణలోకి తీసుకువచ్చి గ్రామ , వార్డు సచివాలయాల ద్వారా వాలంటీర్లచే లబ్ధిదారుల ఇంటి వద్దకే చేర్చడం జరుగుతుందన్నారు. నేడు ఇచ్చిన మాట ప్రకారం రూ. 3 వేలు పెన్షన్ కానుకను రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున పంపిణీ చేయడం జరుగు తున్న దన్నారు. ప్రతి నెల 1వ తేదీ సూర్యోదయం కంటే మునుపు వాలంటీర్ ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ అంద జేస్తున్నారని, గతంలో ఇటు వంటి పరిస్థితి ఎన్నడూ లేదన్నారు. ఇచ్చిన హామీలను ఎక్క డా కూడా వివక్షత చూపకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందజేయడం జరిగిందన్నారు. కేవలం సంక్షేమమే కాకుండా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామానికి సౌకర్యం కల్పిం చామన్నారు. ఇలాంటి సుభిక్షమైన పాలన అందజేస్తున్న వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డికి రాజంపేట నియోజకవర్గం ప్రజానీకం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట మున్సిపల్ వైస్ ఛైర్మన్లు, వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు , మున్సిపల్ సంబంధిత అధికారులు, వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలి : సీపీఐ

**విశాలాంధ్ర-బద్వేల్ :** గోపవరంలోని పలు గ్రామాలలో ఇల్లు లేని నిరుపేదలు తీవ్ర అవస్థలు పడుతున్నారని జగనన్న కాలనీలో కూడా వీరికి ఇవ్వకపోవడంతో ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని అందుకే గురువారం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) గోపవరం మండల సమితి ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ మాట్లాడుతూ.... ప్రతి గ్రామంలో ఒక్కొక్క ఇంటిలో ఇద్దరు ముగ్గురు కాపురాలు ఉండలేక సొంత ఇల్లు కావాలని అడిగితే కొంతమందికి మాత్రమే జగనన్న కాలనీలలో ఒకటిన్నర సెంటు ఇచ్చారని మిగిలిన వారికి ఇవ్వాలని అనేక తపాలుగా ఆందోళన భూ పోరాటం చేసినప్పటికీ ఆర్డిఓ గారు కూడా గతంలో పేదలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ అది నెరవేరలేదని తక్షణం పి.పి కుంట వద్ద సర్వే నెంబర్ 15 57 నందు ప్రభుత్వ భూమి కలదని అందులో పేదవారికి అందరికీ మూడు సెంట్లు ఇంటి స్థలం చొప్పున ఇవ్వాలని అదేవిధంగా అర్హులైన పేదవారికి మూడు ఎకరాల ప్రభుత్వ బంజరు భూమిని మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పేదల పట్ల దయవుంచి ఇంటి స్థలాలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ మోహన్ రాజు, ఆర్ఐ అమర్నాథ్ రెడ్డికి వినతి పత్రం ఇచ్చారు ఈ ధర్నా కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పడిగే వెంకటరమణ, సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి చంద్రమోహన్ రాజు, మండల కార్యదర్శి నాయకులు పెంచలయ్య, ఏరియా కార్యవర్గ సభ్యులు బాలు పీవీ రమణ, వ్యవసాయ కార్మిక సంఘం గోపవరం మండల నాయకులు షేక్ ఖాదర్ భాష, ఆకా చంద్రశేఖర్, ట్యాంక్ మస్తాన్, మాబూ, పెంచలయ్య డిహెచ్‌పిఎస్ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మునిరత్నం ,రమణ యువజన సంఘం నాయకులు బొడ్డు చిన్న తదితరులు పాల్గొన్నారు.

## పింఛను పంపిణీని విజయవంతం చేద్దాం

**విశాలాంధ్ర-గాలివీడు:** నూతన పెన్షన్ రూ.3000 కు పెంపుదల సందర్భంగా శు క్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో లాంఛనంగా ప్రారంభించబోతున్న ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదుభూషన్ రెడ్డి పిలుపునిచ్చా రు. ఈసందర్భంగా ఆయన గురువారం గాలివీడు 1,2,3 సచివాలయాల పరిధిలోని సచివాలయం సిబ్బంది, వాలం టీర్లతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారము పెన్షన్ రూ.3000 రూపా యలకు పెంచిన ఘనత సిఎం జగన్ కే దక్కుతుం దన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సురేష్ కుమార్, రాధికారెడ్డి, శివనాయక్, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

## బాబు షూరిటి భవిష్త్ గ్యారంటీ కార్యక్రమంలో పుట్టా

**విశాలాంధ్ర - మైదుకూరు :** మైదుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బాబు షూరిటి,భవిష్యత్ కు గ్యారంటీ కార్యక్రమం లో భాగంగా దువ్వూరు మండలం కానగూడూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసి ఇంటింటికీ వెళ్లి తెలుగుదేశం పార్టీ విధి విధానాలు, మినీ మ్యానిపెస్ట్ ను తెలియజేసే కరపత్రాన్ని అందజేసి, తమను ఆశీర్వదించమని కోరు తూ భవిష్యత్తు గ్యారంటీ సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ ప్రజలకు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో మండ ల కన్వీనర్ బోరెడ్డి వెంకట రమణారెడ్డి, పాపినేని రాంబాబు, తహర్ హుస్సేన్,రవి, సంజీవరెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం



**విశాలాంధ్ర - వల్లూరు:** కడప తాడిపత్రి జాతీయ రహదారి తోళగన్న పల్లి సమీపంలోని ముళ్లపదల్లో గురువా రం గుర్తు తెలియని మృతదేహం లభ్యమై నది. మృతదేహాన్ని స్థానికులు చూసి పోలీసుల కు సమాచారం అందించడంతో సంఘట న స్థలానికి పోలీసులు చేరుకొని మృత దేహాన్ని పరిశీలించారు. పోలీసులు అం దించిన సమాచారం మేరకు మృత దేహం ఐదు, ఆరు రోజుల క్రితం చనిపో యినట్టు గుర్తించారు. పోలీసులు మృత దేహాన్ని పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు.

## మహిళలను లక్షాధికారిణి చేయడమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర – రామాపురం : స్వయం సహాయక మహిళ సభ్యులను లక్ష అధికారులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నమయ్య జిల్లా డీఆర్డీఏ పీడీ సత్యనారాయణ అన్నారు స్థానిక వెలుగు కార్యాలయంలో గురువారం స్వయం సహాయక సంఘాలకుశిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పొదుపు సంఘాలలో ఉండేమహిళలకు జీవన ఉపాధి పెంపొందించుకునేందుకు వారిని లక్ష అధికారులు చేయాలని ఉద్దేశంతో ప్రభుత్వం వారికి కావాల్సిన ఉపాధి హార్దిక సహాయం అందిస్తామని తెలిపారు సంఘంలో ఉండే మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఆయన తెలిపారు మహిళ లు తమకు వచ్చే రాబడితో జీవనోపాదులను పెంచుకోవాల్సి ఉంటుంది అని ఆయన అన్నారు వెలుగు సిబ్బంది డోక్రా సంఘాల సభ్యులకు జీవనోపాధి మెరుగునకు మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు అధికారులు గంగాధర ధర్మరాజు ఖాదరవల్లి దేవసేన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జెబి హాస్పిటల్‌లో రోబోటిక్ కీళ్ల మార్పిడి వైద్య సేవలు: డాక్టర్ జహింగీర్ భాష

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : కడప నగరం లోని జెబి హాస్పిటల్ నందు అత్యాధునిక రోబోటిక్ మెరుగైన వైద్య సేవలు అందించినట్లు ప్రముఖ కీళ్ల మార్పిడి నిపుణులు డాక్టర్ జహంగీర్ భాష అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అమెరికా చెందిన జాన్సన్ అండ్ జాన్సన్ సంస్థ వారి బ్రాంచ్ చెన్నై నందు రోబోటిక్ కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్సలో ప్రత్యేక శిక్షణ పొందానని తెలిపారు. ఈ అత్యాధునిక రోబోటిక్ కీళ్లమర్పిడిని మొట్టమొదటిసారిగా కడపలో చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే కడప జిల్లా ప్రజలకు ఎన్నో మెరుగైన వైద్య సేవలు అందించానని తెలిపారు ఎంతోమంది వైద్య సేవల కోసం సుదీర్ఘ ప్రాంతాల కు వెళ్లి ఎన్నో ఇబ్బందులకు గుర్తై బాధపడుతున్నారని అటువంటి వారి కోసం మా జేబీ హాస్పిటల్ నందు అతి తక్కువ ఖర్చుతో ఆపరేషన్లు అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. కడప జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## వక్ఫ్ బోర్డ్ ఆస్థులను కాపాడాలని నిరసన

**విశాలాంధ్ర-ప్రొద్దుటూరు:** వక్ఫ్ బోర్డ్ ఆస్థులను కాపాడాలని ఇన్సాఫ్ జిల్లా కార్యదర్శి షరీఫ్ ఆధ్వర్యంలో పట్టణంలోని శివాలయం సర్కిల్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఇన్సాఫ్ జిల్లా కార్యదర్శి షరీఫ్ మాట్లాడుతూ జిల్లాలో వక్ఫ్ బోర్డు ఆస్థులను పరిరక్షించడంలో అధికారులు పూర్తిగా విఫలం అయ్యారని ఎద్దేవా చేశారు. అక్రమణ దారుల నుండి వక్ఫ్ భూములను కాపాడాలని, ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన అధికారులు స్పందించడం లేదని ఆయన అన్నారు. వక్ఫ్ బోర్డ్ ఆస్థుల పరిరక్షణ ఎక్కడా అని, రాష్ట్ర ముస్లిం, మైనార్టీలను విస్మరించిన వారికి ముస్లింలకు ఓట్లు అడిగే హక్కు లేదని, వక్ఫ్ ఆస్థులను పరిరక్షణ చేయలేని ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాష రాజీనామ చేయాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్సాఫ్ సమితి సభ్యులు బాబ, మాలీక్, జబీవుల్లా, కరిముల్లా, షేక్‌షా, షబ్బీర్, రాజ్‌కుమార్, మునయ్య, రవి, బాష, నరసింహులు, సాంబ, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.



# కళ్లకు గంతలతో కార్మికుల వినూత్న నిరసన

విశాలాంధ్ర-కడప రూరల్ : మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె చర్చల ద్వారా నివారించాల్సిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రోజువారి దినసరి కూలీలు తెచ్చి కార్మికులను అదిరించి బెదిరింపులకు పాల్పడడం సరైనది కాదని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.నాగ సుబ్బారెడ్డి, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు కేసి. బాదుల్లా, నగర అధ్యక్ష కార్యదర్శులు నరసింహులు, తారక రామారావులు తెలిపారు. మున్సిపల్ కార్మికుల సమ్మెలో భాగంగా నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆధ్వర్యంలో కండ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకొని ఈ ప్రభుత్వాన్ని చూడలేమని వినూత్నంగా నిరసన తెలియ జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్మో హన్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయాలని మున్సిపల్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కనీస వేతనాలు వర్తింపజేయాలని అడగడమే నేరమని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం మొండిగా బెషజాల కు పోకుండా ప్రజా ఆరోగ్యాలు దృష్టిలో ఉంచు కొని సమ్మె నివారణకు ముందుకు రావాలని కోరారు. మున్సిపల్ కార్మికులకు కనీసవేతనం రూ. 26వేలు ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. పట్టణాల విస్తరణతో కార్మికుల సంఖ్యను పెంచడంతో పాటు, ఆప్కాస్ ద్వారా పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించడంతో పాటు వారి పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలని, గ్రాట్యూటీ, పెన్షన్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ విభాగాల్లో పనిచేసే పారిశుధ్య కార్మికులకు నైపుణ్యాన్ని బట్టి వేతనాలు చెల్లించాలని శాశ్వత ఉద్యోగులకు ఆర్జిత సెలవులు, జీపీఎఫ్ ఖాతాలు, హెల్త్ కార్డుల్ని జారీ చేయాలని డిమాండ్ చేశారు. నాన్ మస్టర్ రోల్ ఉద్యోగులకు కనీస టైమ్ స్కేల్ అమలు చేసి, కరవు భత్యం చెల్లింపు, పాఠశాలల్లో అయాలకు కనీస వేతన చెల్లింపు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు గున్నా గోవిందు, కంచుపాటి జాన్, వెంకటాద్రి, చంద్ర, మేలంగి రాజశేఖర్, నరసింహులు, శీను, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి కే మునయ్య, పాల్గొన్నారు.

## అధికారం కోసం అపద్ధాలు చెప్పడం టీడీపీకే చెల్లు: ఎమ్మెల్యే

**విశాలాంధ్ర-ప్రొద్దుటూరు:** ఎన్నికలు సమీపిస్తుండటంతో ఎలాగైన అధికారంలోకి రావాలన్న దురాశ తో టీడీపీ నాయకులు ప్రజలకు వైకాపా ప్రభుత్వంపై అపద్ధాలు చెప్పడం ప్రజలు గమనిస్తున్నారని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. చైర్‌పర్సన్ ఛాంబర్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్నందున తెలుగు దేశం పార్టీ యొక్క మానసిక స్థితిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలోని పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజాదారణ పొందుతున్న తరుణంలో తేదేపా మాత్రం జగన్ పాలనపై, సంక్షేమ పథకాలపై విమర్శలు, అపధ్ధాలు వల్లిస్తున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ పాలనను జగన్ పాలనను ప్రజలు బేరీజు వేసుకొని ఏ ప్రభుత్వం అయితే ప్రజలకు మేలు చేసిందో ఈ ప్రభుత్వానికి ప్రజలు ఆదరించాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మీదేవి పాల్గొన్నారు.

## క్రీడాకారులవతారమెత్తిన వాలంటీర్లు

**విశాలాంధ్ర- వేంపల్లె:** వేంపల్లి లో వాలంటీర్లు క్రీడాకారుల అవతా రం ఎత్తారని బిజెపి జిల్లా ప్రధా న కార్యదర్శి గాలి హరిప్రసాద్ తెలిపారు. వేంపలిలో జరుగుతున్న ఆడుదాం ఆంధ్ర క్రీడలను గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో క్రీడా స్ఫూర్తిని నింపేందుకు పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులకు ఆడుదాం ఆంధ్రా అన్న క్రీడలను ప్రభుత్వము ప్రవేశపెట్టిందన్నారు. ఆడుదాం ఆంధ్ర పేరుతొ ఆటలు నిర్వహించాలని చెబితే ఇక్కడి అధికారులు మాత్రం వాలింటర్ల తో ఆటలు ఆడి0చడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇది ఎలా వుంది అంటే అధికారులే పరీక్ష పెట్టి వారే వ్రాసి వారే మార్కులు సాధించి వారే బహుమతులు సాధించే విధంగా ఉందని తెలిపారు. ఇంకా సమయం ఉంది కాబట్టి వేంపల్లి లోని క్రీడాకారులందరికి తెలిపి పేద క్రీడాకారులలోతో ఆటలు ఆడించి వారిలో ఉన్న ప్రతిభా పాటవాలను వెలికి తీయాలని ఎంపీడీఓ దివిజకు వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు పి సుష్మ మండల అధ్యక్షుడు ఎన్ సునీల్ కుమార్,బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం ప్రసాద్ రెడ్డి, దొంతు సుమన్ కుమార్,చరణ్,మహేష్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బైజూస్‌తో ప్రభుత్వం ఒప్పందం రద్దు చేసుకోవాలి

విశాలాంధ్ర-కడప రూరల్ : ఆర్థిక మోసాలకు పాల్పడుతున్న బైజుస్ సంస్థతో ప్రభుత్వం ఒప్పందం చేసుకోవడం సిగ్గుచేటని, ఒప్పందం రద్దు చేసుకోకపోతే ఆందోళనలను ఉధృతం చేస్తామనీ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారెడ్డి, జిల్లా కార్యదర్శి వలరాజు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు బి దస్తగిరిలు హెచ్చరించారు. గురువారం కడపలోనీ సీపీఐ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా విద్యా పేరుతో అనేక అక్రమాలకు పాల్పాడుతూ, 9,200 కోట్ల రూ. మనిలాండరింగ్ కేసులలను ఎన్ఫోరసెమెంట్ డైరెక్టరేట్ (ఈడీ)నమోదు చేసిందని, ఈ సంస్థ దివాలా తీసువున్నాడని అటువంటి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం 9 వేల రూ. విలువ చేసే ట్యాబులను 13 వేల రూపాయలకు కొనేట్లు ఒప్పందం చెసుకొందని 3500 కోట్ల రూపాయల ప్రజధనాన్ని బైజుస్ కు దోచిపెడుతుందన్నారు. కోచింగ్‌ల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి 60 వేల రూ. చొప్పున ఫీజులు, 15 వేలు అడ్మిషన్ ఫీజుల ఇలా అక్రమంగా ప్రభుత్వ మద్దతుతో దోచుకుంటుందని అటువంటి సంస్థతో ఒప్పందం రద్దు చేసుకోవాలని లేకుంటే ఉద్యమం తప్పదన్నారు. శ్రీ చైతన్య, నారాయణ కార్పొరేట్ విద్య సంస్థలు విద్యపేరుతో ఆర్థిక అరాచకాలకు పాల్పడుతోందన్నారు. పుస్తకాలు, అడ్మిషన్స్ ఫీజులు, స్కూల్ ఫీజులని, రకరకాల పేర్ల తో శ్రీ చైతన్య, నారాయణ వేల కోట్లు దోచుకుంటుంది అని, ప్రభుత్వం వీటిపైన, వీటి ఆడిటింగ్ పైన దృష్టి పెట్టాలని, పేద, మధ్య తరగతి వారిని నాణ్యమైన విద్య అని మోసపు మాటలు చెప్పి ఆకార్షిస్తున్నారని, శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థల తీరు మార్చుకోకుంటే ప్రత్యక్షంగా సంస్థల దగ్గరే ఆందోళనలు నిర్వహిస్తామని, విద్యా అనేది అందరి హక్కు అని ఇలా విద్యా వ్యాపారం చేస్తే ఒప్పుకొనేది లేదని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి శివశంకర్ ఉపాధ్యక్షులు చంద్ర, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు చైతన్య, నాగార్జున, నాయకులు అఖిరానంద్, అశోక్, భాషా, తేజ పాల్గొన్నారు.

## వైసీపీలో పలువురు చేరిక

**విశాలాంధ్ర-యర్రగుంట్ల :** స్థానిక పురపాలిక పరిధి 11వ కౌన్సిల్ వార్డులో మాజీ కోఆప్షన్ సభ్యురాలు భానుతో పాటు పలు కుటుంబాలు గురువారం వైసీపీ తీర్థం పుచ్చు కున్నాయి. వీరికి స్థానిక ఎమ్మెల్యే డా.సుధీర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పాత వారితో పాటు కొత్త వారికి కూడా పార్టీలో సముచిత స్థానం లభిస్తుందని నాయకు లు హామీ ఇచ్చారు. నేతలను దుశ్శాలువలు, పూలమాలల తో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పలువురు పురపాలిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాలనీని ప్రారంభించిన ఎమ్మెల్యే

**విశాలాంధ్ర-ప్రొద్దుటూరు:** మైదుకూరు మండలంలోని గంజికుంట పంచాయతీ ఉత్సలవరం గ్రామంలో కుంటి మల్లారెడ్డి కాలనీనీ మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యేకు కుంటి మల్లారెడ్డి సేవాసంఘం జాతీయ అధ్యక్షులు కత్తి వెంకటసుబ్బారెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. కుంటి మల్లారెడ్డి కాలనీకి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి, గంజికుంట పంచాయతీ మాజీ సర్పంచ్ లెక్కల శివప్రసాద్, కుంటి మల్లారెడ్డి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక

**విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ :** సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు విష్ణు ప్రీతం రెడ్డి ఆధ్వర్యంలో పలువురు పార్టీలో గురువారం చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా విష్ణు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పని చేయాలని హితవు పలికారు పార్టీలో చేరిన వారు సులోచన, నగర మహిళా ప్రధాన కార్యదర్శి వెంకట సుబ్బమ్మ, నగర ఆర్గనైజేషన్ సెక్రటరీ వెంకట సుబ్బమ్మ, నగర మహిళ కార్యదర్శిలకు పార్టీ నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సమాచార హక్కు చట్టం రాష్ట్ర అధ్యక్షులు కోటపాటి లక్ష్మయ్య, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుశీల్, సిటీ మహిళా అధ్యక్షురాలు లావణ్య తదితరులు పాల్గొన్నారు.